




# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 11-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 286 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నవ్యాంధ్రే నంబర్ వన్

### సులభతర వాణిజ్య ర్యాంకులను విడుదల చేసిన కేంద్రం

### ప్రకటించిన డీఐపీపీ కార్యదర్శి రమేశ్ అభిషేక్

దిల్లీ: సులభతర వాణిజ్య ర్యాంకులను కేంద్రం విడుదల చేసింది. వాణిజ్య సంస్కరణలు, కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా రూపొందించిన ఈ ర్యాంకుల జాబితాను డీఐపీపీ కార్యదర్శి రమేశ్ అభిషేక్ ప్రకటించారు. ఈ ఏడాది ప్రకటించిన జాబితాలో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానంలో నిలవగా.. రెండో స్థానంలో తెలంగాణ, మూడోస్థానంలో హరియానా, నాలుగో స్థానంలో జార్ఖండ్, ఐదో స్థానంలో గుజరాత్ రాష్ట్రాలు నిలిచాయి. అయితే, ఆయా రాష్ట్రాలను నాలుగు విభాగాలుగా కేంద్రం గుర్తించింది. 95శాతం పైబడి సంస్కరణల్ని అమలు చేసిన రాష్ట్రాలను టాప్ అచీవర్స్‌గా, 90 నుంచి 95 శాతం మేర సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలను అచీవర్స్‌గా , 80 నుంచి 90 శాతం సంస్కరణలు అమలుచేసిన రాష్ట్రాలను ఫాస్ట్‌మూవర్స్‌గా, 80 శాతం లోపు సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలను ఆస్పైరర్స్‌గా గుర్తించారు. సంస్కరణల అమలులో వంద శాతం స్కోర్ సాధించిన రాష్ట్రాలుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఝార్ఖండ్, గుజరాత్ నిలిచాయి.

అయితే, టాప్ అచీవర్స్ జాబితాలో 9 రాష్ట్రాలు, అచీవర్స్ జాబితాలో ఆరు, ఫాస్ట్ మూవర్స్ జాబితాలో మూడు, ఆస్పైరర్స్ తరువాయి 2లో..

## అవాస్తవాల ప్రచారం తగదు

- కేంద్రాన్ని నిలదీసే ధైర్యం లేదు
- పవన్ బూటకాలు అందరికీ తెలుసు
- జనసేన అధినేత పవన్‌పై గంటా శరసంధానం
- మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్‌కు 25 ప్రశ్నలను సంధించారు.

పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల్ని పవన్ కళ్యాణ్ కళ్లతో చూడలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీని గెలిపించింది తానే అనే భ్రమలో ఆయనున్నారని ఆక్షేపించారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తేల్చిన నిధుల లెక్కపై పవన్ కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని గంటా నిలదీశారు. రైల్వేజోన్, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజీ ఇలా ప్రతి అంశంలోనూ తెలుగు దేశాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకుంటున్న పవన్... మోదీ, అమిత్ షాను ప్రశ్నించడానికి మాత్రం సాహసం చేయలేకపోతున్నారని గంటా విమర్శించారు. భాజపా మాటలనే పవన్ కళ్యాణ్ మాట్లాడు తున్నట్లు తరువాయి 2లో..

## చిన్నారులంతా క్షేమం..





- ముగిసిన రెస్క్యూ ఆపరేషన్
- కోచ్ సహా నలుగురు చిన్నారులను
- బయటకు తీసుకొచ్చిన సహాయ సిబ్బంది
- చిన్నారులు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలింపు

థాయ్‌లాండ్: థాయ్‌లాండ్‌లోని గుహలో చిక్కుకున్న 12 మంది చిన్నారులు, వారి ఫుట్‌బాల్ కోచ్ అందరూ సురక్షితంగా బయటపడ్డారు. మంగళవారం నలుగురు చిన్నారులను, కోచ్‌ను సహాయక సిబ్బంది క్షేమంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం వారిని ప్రత్యేక అంబులెన్స్‌లో హుటాహుటీన ఆస్పత్రికి తరలించారు. స్ట్రెచర్‌లపై తీసుకెళ్తుండగా చూసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డైవర్ల సహాయంతో ఆదివారం నలుగురు, సోమవారం నలుగురు బాలురు బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. చిన్నారులకు ఇన్‌ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉండటంతో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇంకా చిన్నారులను కలిసేందుకు వారి తల్లిదండ్రులకు అనుమతి ఇవ్వడం లేదు. థాయ్‌లాండ్ ప్రధానమంత్రి ప్రయుత్ చాన్-ఓచా ఆస్పత్రిలో ఉన్న చిన్నారులను కలిసినట్లు తెలుస్తోంది.

జూన్ 23న ఈ 12మంది చిన్నారులు తమ ఫుట్‌బాల్ కోచ్‌తో థాయ్‌లాండ్‌లోని ప్రఖ్యాత తామ్ లుయాంగ్ గుహ చూడడానికి వెళ్లగా వరద ఉద్ధృతి పెరగడంతో అందులోనే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. తొమ్మిది తరువాయి 2లో..

## సీఎం అవార్డులకు 19లోపు దరఖాస్తు చేసుకోవాలి

- రెండు కేటగిరీల్లో ఇచ్చే ఈ అవార్డులకు cmawards.ap.gov.iలో దరఖాస్తు చేసుకోవాలి
- ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రిచే బహుమతుల ప్రదానం
- విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం: 2017-18 సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో మంచి ప్రతిభ కనబర్చిన జిల్లాలకు, ప్రజా పరిపాలనలో ఉత్తమ సేవలు అందజేసిన ప్రభుత్వ ఉద్యోగులకు, టీమ్‌లకు, సంస్థలకు ముఖ్యమంత్రి అవార్డులను బహూకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రెండు కేటగిరీల్లో అందజేస్తున్న ఈ అవార్డులను పొందేందుకు cmawards.ap.gov.inలో ఈ నెల 19లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కేటగిరీ-1 కింద ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలైన బహిరంగ మలవిసర్జన రహితం, అందరికీ గృహాలు, ప్రజా వినతుల పరిష్కారం, ఇ-గవర్నెన్స్, అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం తదితర ఆరు కార్యక్రమాలను వినూత్న రీతిలో అమలు పర్చి మంచి ప్రతిభ కనబర్చిన జిల్లాకు సీఎం అవార్డులు అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా కేటగిరీ-2 క్రింద ప్రజా పరిపాలనలో ఉత్తమ సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. కేటగిరీ-1కు సంబంధించి జిల్లాలోని వినూత్న రీతిలో అమలు పర్చి మంచి ప్రతిభ కనబర్చిన సంబంధిత శాఖ అధికారులు దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. అదే విధంగా కేటగిరీ-2లో ప్రజా పరిపాలనలో ఉత్తమ సేవలు అందజేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, టీమ్‌లు, తరువాయి 2లో..




















### జిల్లాస్థాయి రగ్బీజట్టుకు

## ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థినులు



అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థినులు జిల్లాస్థాయి రగ్బీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనువాసరావు మంగళ వారం తెలిపారు. అనకాపల్లి ఎన్‌టిఆర్ మున్సిపల్ స్టేడియంలో జరిగిన అండర్-18 జిల్లా స్థాయి రగ్బీ క్రీడాకారిణుల ఎంపికలో తమ కళాశాలకు చెందిన ఎం.మేనక, జె.గాయత్రిలు ఉత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. ఈనెల 14,15 తేదీలలో కృష్ణా జిల్లాలో జరిగే 4వ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జట్టుకు తమ విద్యార్థినులు ప్రాతి నిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిను లకు కళాశాల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనువాసరావు, రగ్బీ సెక్రటరీ ఎ.రామకృష్ణ, కోచ్‌లు జేమ్స్, ఎస్.నానాజీ అభినందనలు తెలిపారు.

## తెలుగునాటకరంగ ఘనాపాటి పీసపాటి

- జొన్నలగడ్డ సీతారామశాస్త్రి



విజయనగరం: తెలుగునాటకరంగ ఘనాపాటి పీసపాటి నరసింహమూర్తి అని నంది అవార్డు గ్రహీత జొన్నలగడ్డ సీతారామశాస్త్రి అన్నారు. ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో పీసపాటి నరసింహమూర్తి జయంతిని పురస్కరించుకుని తోటపాలెంలో ఎయిమ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతూ 18 ఏళ్ల వయస్సులో రంగూన్‌రౌడీ అనే నాటకంలో శ్రీకృష్ణుని వేషంతో రంగస్థలంపై అడుగిడి నటజీవితంలో శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, అర్జునుడు, హరిశ్చంద్రుడు, బుద్ధుడు, నారదుడు, నక్షత్రకుడు, బాహుకుడు తదితర పాత్రలతో చరిత్రలో చిర స్థాయిగా నిలిచారని అన్నారు. చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, టంగుటూరి ప్రకాశం పంతులు, మదర్ థెరిస్సా, ఎన్.టి.రామారావు వంటి మహనీయుల చేతుల మీదుగా అవార్డులు పొందారని, ఆంధ్రరత్న, కళాసరస్వతి, నట సామ్రాట్, నట విద్యాధర వంటి బిరుదులు పొందారని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పద్యనాటక రంగంలో నిష్ణాతులైన కుమారి పసుమర్తి కనకమహాలక్ష్మి, గవర సత్తిబాబులను జొన్నల గడ్డతో కలసి ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురు ప్రసాద్, ఉపాధ్యక్షులు పిన్నింటి సూర్య నారా యణ, వనితాక్లబ్ అధ్యక్షురాలు సుభద్రా దేవి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల కళాకారుడు నైదాన పైడిరాజు, ఎయిమ్ పాఠశాల పాలనాధికారి బాలాజీ, ప్రధానోపాధ్యాయులు సూర్యారావు పాల్గొన్నారు.

## 5వ వార్డు సంకల్ప శ్రీకృష్ణ సేవా సంఘం ఏర్పాటు



5వవార్డులో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ సేవా సంఘం

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని 5వ వార్డు సంకల్ప శ్రీకృష్ణ సేవా సంఘం ఏర్పాటు చేశారు. ప్రెసిడెంట్‌గా కేశనకుర్తి బాబురావు, వైస్ ప్రెసిడెంట్‌గా కుడక సూరి బాబు, సెక్రటరీగా వంటాకుల శ్రీనివాసరావు, కోశాధికారిగా కొవ్వడ మధుసూధనరావు, జాయింట్ సెక్రటరీ క్షత్రియ నాగరాజు, ఇసి మెంబరు అనుపోజి చిట్టి రమణ, ఇసి కోలుకలు పరిమేశ్వరరావు, 5వ వార్డు గానుగుల శైలజ, వార్డు నాయకులు గానుగల రమణబాబు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌విడిఎస్ సమన్వయకర్త వి.కృష్ణ మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, ప్రతీ ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త వేరి చేసి మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే విధంగా చూడాలన్నారు. నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా యువతీ యువకులకు శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటే విధంగా చూడాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంకుడు గుంతలు తవ్వకంపై అవగాహన కల్పించాలని కోరారు.

## నిత్యావసర సరుకులు, వంటపాత్రలు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం లక్ష్మిపురంలో రెండు పూరిల్లు అగ్నికి దగ్ధం అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న భీమిలి నియోజక వర్గ జన సేన నాయుకులు ఆలీవర్ రాయి తక్షణం స్పందించారు.బాధితులు కుప్ప రాసమ్మ, కుప్పసూరమ్మ లకు తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి రెండు వేలు నగదు నిత్యవసర సరుకులు వంటపాత్రలు అంద జేశారు. బాధిత కుటుంబాలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఇందులో పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

విజయనగరం : జిల్లా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని, అర్హత గల విద్యార్థులు ప్రవేశాలు పొందాలని విజయనగరం జిల్లా నోడల్ అధికారి జి.ఎరుకునాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు రీఇంబర్సెమెంట్‌వర్తిసుందని, ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలుగా సాలూరు, ఎస్ కోట, గుమ్మలక్ష్మిపురం, చీపురుపల్లి, విజయనగరం సంస్కృత కళాశాలలు ఉన్నాయని, ఎయిడెడ్ కళాశాలలుగా ఎం ఆర్ అటానమస్ కాలేజీ, ఎం ఆర్ డిగ్రీ కాలేజీ, గరివిడిలోని ఎస్ డి ఎస్ కాలేజీ,బొబ్బిలిలోని రాజా ఆర్ ఎస్ ఆర్ కె కాలేజీ, పార్వతీపురంలోని ఎస్ వి డి కాలేజీలు ఉన్నాయని పూర్తి వివరాలకు 9440106502 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## ఈనెల 20న తపాలా అదాలత్

విజయనగరం : విజయనగరం పోష్టల్ డివిజన్ పరిధిలో వినియోగదారుల వ్యక్తిగత ఫిర్యాదులు, సమస్యలు పరిష్కరించడానికి ఈనెల 20వ తేదీన ఉదయం 11గంటలకు పోషటల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో తపాలా అదాలత్ ఫెన్సన్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు పి.ఆనందరావు, సూపరింటెండెంట్ ఆప్ పోష్ట్ ఆఫీస్ విజయనగరం డివిజన్ చిరునామాకు వారి సమస్యలు పంపించినచో ఆ రోజు పరిష్కరిస్తామని తెలిపారు.

## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల కార్యవర్గం

నర్సీపట్నం : నర్సీపట్నం డివిజన్ శాఖ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అనకాపల్లిలో జరిగిన నర్సీపట్నం డివిజన్ మూడవ మహాసభలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా, గౌరవ అధ్యక్షుడుగా డి.సత్తిబాబు, వేపాడ సత్యనారాయణ, కార్యదర్శిగా ఎన్‌సి హెచ్‌ఎల్.ప్రసాద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి.రమేష్, గౌరవ సలహాదారుగా భాస్కరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిహెచ్‌టి.బాబ్జి, కోశాధికారిగా డి.రమేష్‌లను ఎన్నుకున్నారు.

## ట్రాన్స్‌కో ఏఈగా అప్పలనాయుడు

రోలుగుంట : మండల ట్రాన్స్‌కో ఏఈగా ఎల్.అప్పలనాయుడు నియమితులయ్యారు. ఇక్కడ ఈ స్థానంలో విధులు నిర్వహించే శ్రీనివాసరావు విశాఖకు బదిలీ అయ్యారు. మండల నాయకులు పూర్తి స్థాయి ఏఈని నియమించాలని పలు దఫాలు ఒత్తిడి తేవడంతో స్పందించిన అధికారులు దేవరాపల్లిలో సబ్ ఇంజనీర్‌గా పని చేస్తున్న ఎల్.అప్పలనాయుడుకు పదోన్నతి కల్పిస్తూ ఇక్కడకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన విధుల్లో చేరారు.

### బ్రాహ్మణ కులదృవీకరణ పత్రాల

## జారీ నిరాకరణపై ఫిర్యాదు

రావికమతం : బ్రాహ్మణ కులస్థులకు కుల దృవీకరణ పత్రాలు జారీకి నిరాకరిస్తున్న రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు మరుపాక గ్రామానికి చెందిన కొంత మంది యువకులు తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు దృవీకరణ కోసం ఏడు రోజుల క్రితం దరఖాస్తు చేసిన తనకు దరఖాస్తు తిరస్కరిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారుల నుంచి సమాచారం అందిందన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన తహశీల్దార్‌తో పాటు జిల్లాలో అన్ని మండలాల్లో బ్రాహ్మణ కులస్తులకు కులదృవీకరణ జారీ చేస్తుండగా ఇక్కడ మాత్రమే నిరాకరించడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్నామన్నారు.

## కొయ్యూరు ఇన్‌చార్జి ఎంపిడిఒగా రెహమాన్

కొయ్యూరు : కొయ్యూరు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ఎస్‌కె.రెహమాన్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపిడిఒ జానకి శిక్షణకు వెళ్లడంతో ఆమె స్థానంలో కార్యాలయ సూపరిండెంటెంట్ రెహమాన్‌ను నియమిస్తూ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డివి.రమణమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

## వరునారుపై సస్యరక్షణ అవసరం

కొయ్యూరు : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుకు అగ్గి తెగులు సోకే ప్రమాదం ఉందని, రైతులు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి విజయలక్ష్మి సూచించారు. నారుపై అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోన్ 0.5 మిల్లీమీటర్లు మందును లీటరు నీటిలో కలిపి నారుపై పిచికారీ చేయాలన్నారు. నాట్లపై దీని ప్రభావం అధికంగా ఉంటే ట్రైసైక్లోజోన్‌తో పాటు హెక్సాకానజోల్ 2 మిల్లీమీటర్లు కలిపి పిచికారీ చేయాలన్నారు. ముఖ్యంగా తెగులు సోకిన వారు నాట్లు వేసేందుకు ఉపయోగించే సమయంలో నారు చిగుర్లు కత్తిరించాలని వ్యాప్తి చెందకుండా నాట్లు వేసేటప్పుడు కాలిబాటలు వేసుకోవాలన్నారు.

## ఆశల అభినందన సభ

నాతవరం : ఇటీవల ప్రభుత్వం ఆశలకు జీతాలు పెంపుదలపై ఆశలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం గునుపూడి, నాతవరం పిహెచ్‌సిలో అభినందన సభ నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వజ్రపు సత్యవతి మాట్లాడుతూ పోరాటంతోనే ఆశవర్కర్లకు రూ.3వేల పారితోషికం సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పి.హైమావతి, ఎన్.లక్ష్మి, ఎల్.నాగలక్ష్మి, లక్ష్మి, ఎ.కుమారి, పి.సత్యవేణి పాల్గొన్నారు.

## మాజీ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మృతి

రోలుగుంట : రోలుగుంట పిఎసిఎస్ మాజీ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కన్నూరు బెన్నయ్యనాయుడు సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈయన మరణం పట్ల పలు గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్య నారాయణ, ప్రస్తుత పిఎసిఎస్ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకట్రావు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## చెత్త సంపద కేంద్రాలు త్వరితగతిన పూర్తి చేయాలి

నర్సీపట్నం : చెత్త సంపద తయారీ కేంద్రాలు త్వరితగతిన పూర్తి చేయాలని డిఎల్‌పిఒ శిరిషారాణి ఆదేశించారు. మండలంలోని వేములపూడి పంచాయతీ పంచాయతీ పరిపాలనాధికారి సుబ్రహ్మణ్యంతో కలిసి చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు.

మొదటి పేజీ తరువాయి

### సీఎం అవార్డులకు 19లోపు దరఖాస్తు చేసుకోవాలి

సంస్థలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ రెండు కేటగిరీలలో అందిన దరఖాస్తులను జిల్లా స్థాయిలో ఈ నెల 24వ తేదీలోపు, హెచ్‌ఓడి స్థాయిలో 29లోపు, డిపార్ట్‌మెంటల్ కమిటీ స్థాయిలో ఆగస్టు 3లోపు. రాష్ట్ర స్థాయి కమిటీ స్థాయిలో ఆగస్టు 8లోపు ప్రాసెస్ చేయాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 9 నుండి 13 మధ్య ముఖ&్యమంత్రి ఆమోదంతో తుది జాబితాను రూపొందించి అవార్డులకు ఎంపికైన వారికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి ఈ బహుమతులను ప్రదానం చేస్తారని కలెక్టర్ తెలిపారు.

### చిన్నారులంతా క్షేమం

రోజుల తర్వాత వారిని బ్రిటిష్ గజ ఈతగాళ్లు కనిపెట్టారు. కానీ, గుహలో నీటి మట్టం పెరగడం, బురద కూరుకుపోయిన కారణంగా చిన్నారులను బయటకు తీసుకురావడం సవాలుగా మారింది. పిల్లలు నీరసంగా ఉండడంతో పాటు ఎవ్వరికీ ఈత రాకపోవడంతో సహాయక చర్యలు కత్తిమీద సాములా మారాయి. ఎట్టకేలకు పలు విదేశీ డైవర్లు, థాయ్ డైవర్లు కలిసి చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. దీంతో పిల్లల తల్లిదండ్రులు సహా ప్రపంచవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### నవ్యాంధ్రే నంబర్ వన్

జాబితాలో 18 రాష్ట్రాలు నిలిచాయి. మరోవైపు, సంస్కరణల అమలు స్కోర్‌లో ఎక్కువ పురోగతి సాధించిన రాష్ట్రాల జాబితాలో అసోం, తమిళనాడులకు చోటు లభించింది. ఆస్తుల రిజిస్ట్రేషన్‌లో ఛత్తీస్‌గఢ్, నిర్మాణ రంగ అనుమతుల్లో రాజస్థాన్, కార్మిక చట్టాల్లో బంగాల్, పర్యావరణ రిజిస్ట్రేషన్లకు కర్ణాటక, భూమి లభ్యతలో ఉత్తరాఖండ్, పన్నుల చెల్లింపులో ఒడిశా, పర్యవేక్షణ అమలులో మధ్యప్రదేశ్, ఐటీ పారదర్శకతలో మహారాష్ట్ర వంద శాతం స్కోర్‌ను సాధించాయి.

### అవాస్తవాల ప్రచారం తగదు

ఉందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం పంపిన దస్త్రాలు కేంద్రం వద్దే పెండింగ్‌లో ఉన్నాయని.. వీటి గురించి మాట్లాడే ధైర్యం పవన్‌కు లేదని విమర్శించారు.

### వ్యాపార వాతావరణంలో నిరంతర మార్పులతోపాటు

## నాయకత్వ లక్షణాలు కల్గివుండాలి

- సిఎండి రాయ్‌చౌధురి



గాజువాక : వ్యాపార రంగంలో నిరంతర మార్పులతో పాటు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని, అప్పుడే లక్ష్యాలను సాధించడానికి వీలుపడుతుందని స్టీల్ ప్లాంట్ సిఎండి పి రాయ్‌చౌధరి పేర్కొన్నారు. ఉక్కునగరంలో "లీడర్‌షిప్ అండ్ టీం బిల్డింగ్"పై రెండురోజుల పాటు జరగనున్న శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమయ్యింది. కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్ సిఎండి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. పని విధానం లో వ్యూహాత్మక ప్రాధాన్యతను గుర్తించి టీం వర్కు నిర్వహిస్తే లక్ష్యాలను అదిగమించవచ్చున్నారు. రెండురోజుల పాటు జరగనున్న ఈ వర్కు షాపులో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్, జనరల్ మేనేజర్లతో కూడిన ఉన్నత స్థాయి యాజమాన్యం టీం వర్కుపై లక్ష్యాలను అదిగమిస్తారన్నారు. వర్కు షాపు యొక్క వివర ణాత్మక కార్యక్రమాలలు, వివరాలను క్లుప్తంగా టివిఆర్ లెర్నింగ్ సిస్టమ్స్, బెంగళూరు, ఐఐఎం-అహ్మదాబాద్ మాజీ ప్రొఫెసర్ డా. టివి రావు వివరించారు. కార్యక్ర మానికి స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) కిషోర్ చంద్రదాస్ స్వాగతం పలుకుతూ వర్కుషాపు యొక్క ప్రయోజనాలు, ప్రాముఖ్యను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు పిసి మహాపాత్రో, వివి వేణుగోపాల్‌రావు, పికె రథ్, ఉక్కు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన నికోలాటెస్లా జన్మదిన వేడుకలు



అనకాపల్లి : ప్రపంచానికి విద్యుత్ వెలుగులు పంచిన నికోలాటెస్లా జన్మదిన వేడుకలు పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ పురవీధుల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించి, వేల్పులవీధి, సీతారామ కళ్యాణ మండపంలో కేక్ ను కట్ చేసి, భర్తడే శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు. ప్రతీ ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్ముతున్నాయన్న, అనేక విద్యుత్ పరికరాలు అడగడుగున ఉపయోగపడుతున్నాయన్న అందుకు కారకులు నికోలాటెస్లా అని అన్నారు. విద్యుత్ ఉత్పత్తిని సులభతరం చేసి ఎంత దూరం అయిన పంపగలిగే ప్రసార వ్యవస్థను నెలకొల్పిని శాస్త్రవేత్తగా నికోలాటెస్లాను గుర్తుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ తనికేళ్ల కోటేశ్వరరావు, సెక్రటరీ తుమ్మ్మ సూరిబాబు, ట్రెజరర్ సూరంపూడి రఘురామయ్య, కమిటీ సభ్యులు, ఎలక్ట్రికల్ షాపుల యజమానులు, ఏపిడిపిఈసిఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేల్పుల వీధి కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు.

## ముంబైని ముంచెత్తతున్న వానలు

ముంబై: భారీ వర్షాలు ముంబై వాసులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయ్. నగరంలో ఏ రోడ్డు చూసినా చెరువునే తలపిస్తోంది. నాన్ స్టాప్ వానతో నగరవాసులు నరకం చూస్తున్నారు. భారీ వర్షాలు ఓ మహిళ ప్రాణం తీశాయి. అటు ఉత్తరాది రాష్ట్రాల్లోనూ పలు చోట్ల వర్షాలు కుమ్మేశాయ్. రుతుపవనాల ప్రభావంతో ఉత్తరాది రాష్ట్రాల్లోజోరువానలు కురుస్తున్నాయ్. మహారాష్ట్ర, ముంబైలో వర్షాలు కుమ్మేస్తున్నాయ్. చిన్న చినుకు పడితేనే చిత్తడయ్యే ముంబై మహానగరం.. భారీ వర్షాలకు వణికిపోతోంది. వరదనీరు వచ్చి చేరడంతో ముంబైలో ఏ రోడ్డు చూసినా చెరువునే తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో జనాల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. నాలుగు రోజులుగా ముంబైలో వర్షాలు పడుతూనే ఉన్నాయి. థానే, పరేల్, ధరావి, కింగ్స్ సర్కిల్, మాతుంగా, దివాతో పాటూ చాలా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లోకి కూడా నీళ్లు చేరడంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. అటు రోడ్లు చెరువులుగా మారిపోవడంతో వాహనదారుల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు శ్లాఘనీయం



ఆరిలోవః విశాఖ నగరం స్వచ్ఛ ప్రదేశంగా పలువురి మన్ననలను పొందడం వెనుక మున్సిపల్ కార్మికుల నిరంతర శ్రమ దాగి వుందని, దానిని కొనసాగిస్తూ, పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్క పౌరుడు తీసుకోవాలని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ చీఫ్ మేనేజరు సీ.వీ.నరసింహ దాసు అన్నారు. మంగళవారం నాడు ఆరిలోవ ఒకటవ వార్డులో హిందుస్తాన్ పెట్రోలియం వారు నిర్వహించిన అసలైన స్వచ్ఛతా హీరోల సత్కార సభలో పాల్గొని ప్రసంగించారు. రాత్రి పగలు, ఎండవానలను లెక్క చేయక తమ ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి శ్రమిస్తున్న నిజమైన హీరోలైన పారిశుద్ధ్య కార్మికులకు ఎంతైనా ఋణపడి వుంటామని సీనియర్ మేనేజరు మహేష్, ప్రముఖ సమాజ సేవకుడు బీ.వీ.రమణ కొనియాడారు. అందరికీ స్వచ్ఛతా కిట్లు, తువ్వాళ్లు అందజేసి, పూల మాలలతో సత్కరించారు. హాజరైన వారందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో 150 మంది పారిశుద్ధ్య కార్మికులు, ఇన్స్టిట్యూట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వేన్యూకోలనీలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖ సిటీః రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం స్థానిక రైల్వేన్యూకోలనీలోని 33వ వార్డు కమ్యూనిటి హల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికులలో ఆధికశాతం మంది కాలుష్య సమస్యలు, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 200 మందికి దంత పరీక్షలు, 150 మందికి కంటి వైద్య పరీక్షలు, 220 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు రాఘవమ్మ ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పోలవరం పర్యటనకు

# కేంద్ర మంత్రి గడ్కరీ రాక

## ఎంపీ హరిబాబు



సోమవారం నగరంలోని ఎంవీపీ కోలనీలోని ఎంపీ కార్యాలయంలో జరిగిన నగర పార్టీ కార్యవర్గ సమావేశంలో అయన మాట్లాడుతూ, ప్రస్తుత సమయంలో గతంలో ఇచ్చిన హామీలకు మించి ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నిధులు కేటాయించినప్పటికీ వాటిని విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో పార్టీ వైఫల్యం ఉందనే విషయం బహిర్గతమైందన్నారు. అయినప్పటికీ, వార్డు స్థాయిలో ప్రతీ కార్యకర్త బీజేపీ ఈ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను, నెరవేర్చిన ఫలితాలను ప్రచారం చేసినట్టయితే కొంతవరకూ నష్టాన్ని పూడ్చుకోవచ్చన్నారు.

ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు వేల సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

విశాఖపట్నం: విశాఖ యంపి డా.కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పోలవరం సందర్శించి విశాఖ రానున్నారన్నారు. జూలై 11వ తేదీన సాయిప్రియ రిసార్ట్స్‌లో రాష్ట్ర వ్యాప్తంగా విశాఖ నగర పదాధికారులు, రాష్ట్ర పదాధికారులు కార్యకర్తలు, నాయకులతో సమావేశమై పోలవరం ప్రాజెక్టుకి సంబంధించిన విషయాలు, కేంద్రం ఇచ్చిన నిధులు వివరాలు తెలియ చేస్తారని తెలిపారు. 12వ తేదీన పోర్టు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. 13వ తేదీన విశాఖ నగరం ఏ.యూ. కన్వెన్షన్ సెంటర్ బీచ్ రోడ్ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

### *కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పర్యటనను సద్వినియోగం చేసుకోవాలి*
### *ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు*

ఈ నెల 12 , 13 తేదీల్లో నగర పర్యటనకు కేంద్ర నౌకా రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రానున్న సందర్భంగా విశాఖ అభివృద్ధికి మరిన్ని నిధులు వచ్చేలా కోరడం జరుగుతుందని విశాఖపట్నం ఉత్తర నియోజక వర్గ శాసన సభుడు పి విష్ణుకుమార్ రాజు తెలిపారు.

### *గడ్కరీ విశాఖ పర్యటన విజయవంతం చేయండి*
### *ఉత్తరాంధ్ర యమ్మెల్సీ మాధవ్*

ఉత్తరాంధ్ర యమ్మెల్సీ పివియన్ మాధవ్ గారు మాట్లాడుతూ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గారు జూలై 11, 12, 13 తేదీలలో మూడు రోజుల పాటు విశాఖ నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని, వారి విశాఖ పర్యటన విజయవంతం చేయాలని తెలిపారు.

కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పివి నారాయణరావు ,బుద్ధా లక్ష్మీనారాయణ, పృధ్వీరాజ్, ప్రకాశరెడ్డి, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు అప్పలకొండ యాదవ్ ,కేశవకాంత్, బిజెపి నగర పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు హాజరైనారు.

## ఆంధ్ర రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయానికై

# రాష్ట్ర కార్మిక గర్జన

ముఖ్యవక్తలుగా కా॥పి.మధు, కా॥ కె రామకృష్ణ
సిపిఎం, సిపిఐ పార్టీలు



విశాఖపట్నంః దేశంలోను, రాష్ట్రంలోను కార్మికవ్యతిరేక ప్రభుత్వాలు పరిపాలిస్తున్నాయి. నవ్యాంధ్ర ప్రదేశ్‌లో తెలుగుదేశంతోటే అభివృద్ధి సాధ్యమని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని సిపిఎం (ఐ) పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మికులకు తీవ్ర ద్రోహం చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను నాశనం చేస్తున్నది. విభజన చట్టంలోని హామీలు అమలు చేయకుండా ఎ.పి.కి అన్యాయం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, కార్మిక ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయంకై నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికై సిపిఎం, సిపిఐ పార్టీలు కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా జూలై 13న ఉ॥10గం॥లకు విశాఖలో "రాష్ట్ర కార్మిక గర్జన" సభ నిర్వహిస్తున్నాయి. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నట్టేట ముంచుతున్నాయని, ఇందుకు ఉదాహరణగా ప్రభుత్వ కంపెనీలను తెగనమ్ముతున్నారన్నారు. ఇందులో భాగంగా హిందుస్తాన్ జింక్‌ను అమ్మేశారు. ఇప్పుడు డిసిఐ ని అమ్మకానికి పెట్టారు. బ్యాంకులు, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఇన్సూరెన్స్, ఆర్టీసి, రక్షణరంగం, పోర్టు ఇలా అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలకూ ప్రత్యామ్నాయంగా సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలు నూతన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మిస్తున్నాయి. కనుక రాష్ట్ర దోపిడీ రాజకీయాలు మార్చేందుకు సిపిఐ, సిపిఐ(ఎం) పార్టీలు చేస్తున్న ఈ నూతన రాజకీయ ప్రత్యామ్నాయ ప్రయత్నాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# విద్యతో అన్ని రంగాల్లో రాణించొచ్చు

## ఏయూ ఆర్థిక విభాగాధిపతి ప్రొ. పుల్లారావు



విశాఖపట్నం సిటీః విద్యతో ప్రపంచంలోని అన్ని రంగాల్లోనూ రాణించవచ్చునని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎకనమిక్స్ విభాగం అధిపతి డి. పుల్లారావు అన్నారు. మంగళవారం ఎంవిపి కాలనీలోని మత్స్యకార పాఠశాలలో గల విద్యార్థినీ విద్యార్థులకు చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం అధ్యక్షతన నోట్లు పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా ప్రొ. పుల్లా రావు మాట్లాడుతూ ఎంవిపి జోన్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. ఈశ్వరరావు, టాస్క్‌ఫోర్స్ విభాగం సబిన్‌స్పెక్టర్ కె. సతీష్ ఈ నోట్సు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యనభ్యసించడానికి పేదరికం అడ్డుకాదని అన్నారు. అనంతరం ఎంవిపి జోన్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. ఈశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ అనే పునాదిపై పెరగాలన్నారు. టాస్క్‌ఫోర్స్ విభాగం సబిన్‌స్పెక్టర్ కె. సతీష్ మాట్లాడుతూ విద్యలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం మాట్లాడుతూ పుస్తకాల పంపిణీ విషయంలో సహకరించిన శివశంకర్ విద్యామందిర్ ప్రిన్సిపాల్ శ్రీసుధ, వెంకటేశ్వరరావుల కృషి ప్రసంశనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల, జిల్లా ఫోరం ప్రధాన కార్యదర్శి జివి కుమార్, సభ్యులు కె. ఎల్లయ్య, పి. శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవాణి, ఉపాధ్యాయిని గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా వుండాలి

- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి
- గెడ్డలు, మురుగుకాల్వల్లో చెత్తాచెదారాలు పారవేయకండి
- యుద్ధప్రాతిపదికన యుపూడికలు తీయించాలి
- ఆదేశించిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖ సిటీః మున్ముందు భారీ వర్షాలు కురిసే అవకాశముందని, పట్టణంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని, దక్షిణ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్టణం దక్షిణ నియోజకవర్గం 15వ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ నగరంలోని లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టామన్నారు. గత అనుభవాల దృష్ట్యా ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజలకు తెలిపారు. గెడ్డలు, భారీ మురుగునీటి కాల్వల్లో పూడికలు తీయించాలని అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.
కాల్వలు, మ్యాన్‌హోల్స్‌తో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. వరద ముంపు గురించి స్థానికులకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలన్నారు. ఈ విధంగా ప్రజా దర్బార్‌లో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మి, శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఆధార్ అనుసంధానం జాప్యంపై ఫిర్యాదు

యలమంచిలి రూరల్ : ఆధార్ అనుసంధానం చేయడంలో మీ సేవ నిర్వాహకులు జాప్యం చేస్తున్నారని తహశీల్దార్ అప్పలరాజుకు స్థానిక న్యాయవాది రామ్మోహనరావు ఫిర్యాదు చేశారు. ఆధార్ అనుసంధానం చేయడానికి పటణంలో ఉన్న రెండు మీ సేవ కేంద్రాలకు వారం రోజుల నుంచి తిరుగుతున్నామని, సాంకేతికలోపం అంటూ సమాధానమిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# 15 నుంచి చౌల్ట్రీలో జగన్నాధుని అవతార దర్శనం

విశాఖపట్నం: ఆషాఢ శుద్ధ విదియ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 14న ఒరిస్సాలోని పూరీ క్షేత్రంలో నిర్వహించే రథయాత్రను దేశ వ్యాప్తంగా అదే రోజు అన్ని ప్రాంతాల్లోను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విశాఖ నగరంలోని జగన్నాధ ఆలయాల్లోని ఈ నెల 14న సాయంత్రం రథయాత్రను చేపట్టేందుకు సన్నధమవుతున్నారు. ఇప్పటికే ఆలయాన్ని నూతన శోభను సంతరించుకుంటున్నాయి. టౌన్ కొత్తరోడ్‌లోని జగన్నాధస్వామి ఆలయం, ఉత్కళ్ జగన్నాధ ఆలయం, స్టీల్ ప్లాంట్‌లోని ఆలయం, జిల్లా పరిషత్ సమీపంలోని కృష్ణ చైతన్య మఠం, ఇస్కాన్ విశాఖ శాఖ, హరేకృష్ణ మూమెంట్ తదితర సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో రథయాత్రలు జరుగనున్నాయి. ఇప్పటికే ప్రచార కార్యక్రమాలు, మార్గ నిర్దేశం చేయడం జరిగింది. రథయాత్రను నగరంలో శోభాయాత్రగా నిర్వహించి, నగర సంకీర్తనను చేయనున్నారు. అనంతరం తొమ్మిది రోజుల పాటు విశేష అర్చనలు చేసి, తదుపరి తిరుగు రథయాత్ర చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. పూరీ క్షేత్రంలో జరిగే రీతిలోనే అన్ని ప్రాంతాల్లోను నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం. ప్రత్యేకించి వన్ టౌన్‌లోని జగన్నాధుని ఆలయం నిర్వహించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. స్వామిని దశావతారాల రూపంలో ఆలంకారం చేసి, దర్శనం కల్పిస్తుంటారు. రథయాత్రకు ముందు పండితులు, వేద విద్యార్థులు వేద పారాయణలు చేస్తుండగా, విద్యార్థినీ విద్యార్థులు గీతా పఠనం, బాల బాలికలు నృత్య ప్రదర్శనతో స్వామి పాత నగరం కొత్తరోడ్ వద్ద గల ఆలయం నుంచి జగదాంబ జంక్షన్ వద్ద గల టర్నర్ చౌల్ట్రీకు ఊరేగింపుగా చేరుకుంటుంది. అనంతరం స్వామికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అలంకార దర్శనం చేయడం జరుగుతుంది. తదుపరి రోజు నుంచి ఉదయం ప్రత్యేక అర్చన అనంతరం స్వామి భక్తులకు దశావతారాల్లో దర్శనమిస్తారు.

రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో భక్తులకు ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక శీఘ్ర దర్శనం కూడా ఏర్పాటు చేశారు. జగన్నాధ ఉత్సవాల సందర్భంగా చౌల్ట్రీ జాతర వాతావరణాన్ని తలపించింది. 1964 నుంచి నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో ముందుగా రధోత్సవం, అనంతరం దశావతార ప్రదర్శనం జరుగుతాయి. ఈ ఉత్సవాలో ఉదయం నేత్రోత్సవం, అంకురార్పణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. దీనిలో భాగంగా దశావతాల దర్శనం అనంతరం భక్తుల దర్శనం, తిరుగు రథయాత్ర, జరుగుతుంది. ఈ క్రమంలో స్వామి పెరుమాళ్లను తిరిగి ఆలయంలో ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాల్లో ఉదయం 5 గంట నుంచి 6 వరకూ మేలుకొలుపు, నాదస్వరం, 6 గంట నుంచి నిత్య పూజ, గోత్ర నామాలతో అర్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ, భగవద్గీత పారాయణ, సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు జరుగనున్నాయి. అదే విధంగా ఇస్కాన్ విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో జగన్నాధుని రథయాత్రకై విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. వేద కార్యక్రమాలు అనంతరం ప్రత్యేక వేదికపై స్వామిని వేంచేపు చేసి ఆరాధనలు చేయడం జరుగుతుంది. హరేకృష్ణ మూమెంట్, ఆధ్వర్యవంలోను, ఉత్కళ్ సమాజ్, శ్రీకృష్ణ చైతన్య మఠం ఆధ్వర్యంలోను భారీ సంఖ్యలో రథయాత్రలు చేపట్టనున్నారు.

## పరిశుభ్రత ఉద్యమ ర్యాలీని ప్రారంభించిన ప్రభుత్వ విప్ పి.జి.విఆర్ నాయుడు

విశాఖపట్నం: పరిశుభ్రత ఉద్యమ ర్యాలీని రాష్ట్ర ప్రభుత్వ విప్, పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) మంగళవారం ప్రారంభించారు. ర్యాలీ మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపం నుండి యారాడ పార్కు కాలనీ వరకు ఎంతో సంబరంగా, ఉత్సాహంగా కొనసాగింది. స్వచ్ఛ భారత్ పక్షోత్సవాలు జూలై 1 నుండి 15వరకు నిర్వహణలో భాగంగా మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జివియంసి, హెచ్‌పిసిఎల్ సంయుక్తంగా నిర్వహించాయి.

ర్యాలీలో కళా ప్రదర్శనలు, నాటికలు, పారిశుధ్యంపై అవగాహన పెంపొందించే శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకొంది. శకటాలలో బీట్ ప్లాస్టిక్, డెంగ్యూ నివారణ, సోర్స్ సెగ్రిగేషన్ ఆకర్షణీయంగా నిలచి ఆకట్టుకొన్నాయి.

జివియంసి అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, వివిధ పాఠశాలల విద్యార్దిని విద్యార్దులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, జివియంసి సిబ్బంది, ఉపాధ్యాయులు, హెచ్.పి.సి.ఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. హెచ్.పి.సి.ఎల్ పి.ఆర్ సీనియర్ మేనేజర్ శర్మ ర్యాలీని నడిపించారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
అద్దెకు వాహనము
టెండరు ప్రకటన నెం.: eT-SrDME-WAT-67-2018
పని పేరు: కోచింగ్ డిపో ఆఫీసర్స్, విశాఖపట్నం వారి అధికారిక వాడకం కొరకు రోడ్డు వాహనం ఒకటి రెండు సంవత్సరాల కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.
పని విలువ సుమారు: ₹7,07,721/-, బయానా: ₹ 14,160/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 14.08.2018న 1500 గంటలు.
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సీనియర్ కోచింగ్ డిపో ఆఫీసర్ విశాఖపట్నం
PR-226/J/18-19

ఈస్ట్ కోస్ట్ రైల్వే
బొబ్బిలి రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ స్టాండు
టెండరు ప్రకటన సంఖ్య. WCL/1/CSC/VBL/2018, తేది. 05.07.2018
పని పేరు: బొబ్బిలి (VBL) రైల్వే స్టేషన్ వద్ద సైకిల్/స్కూటర్/మోటారు సైకిల్ మరియు కారు పార్కింగ్ స్టాండ్ 1057.36 చ.మీటర్లు కాంట్రాక్టు మేనేజ్‌మెంట్.
03 (మూడు) సంవత్సరాలకు లైసెన్సు విలువ: ₹6,64,636/-, బయానా: ₹ 66,464/-, టెండరు ఫారం ఖరీదు: ₹2,000/-.
టెండరు ఫారంలు అమ్మకం తేదీ & సమయం: 12.07.2018న 1100 గంటల నుండి, టెండరు ఫారంలు అమ్మకంనకు ఆఖరు తేదీ & సమయం: 12.08.2018న 1500 గంటల వరకు, టెండర్లు స్వీకరించు ఆఖరు తేదీ & సమయం: 13.08.2018న 1500 గంటల వరకు, టెండరు ఫారం దాఖలు ప్రారంభం: 13.08.2018న 1100 గంటల నుండి, టెండర్లు తెరచు తేదీ & సమయం: 13.08.2018న 1530 గంటలకు
టెండరు ఫారంలు లభించు చోటు: సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు, స్టేషన్ రోడ్, దొండపర్తి, విశాఖపట్నం-4 వద్ద పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైట్ www.eastcoastrail.indianrailways.gov.in నందు కూడ లభిస్తాయి.
ఇంటర్నెట్ నుండి పొందిన టెండరు డాక్యుమెంట్లలో ఏదైన వ్యత్యాసమున్నచో ఈ కార్యాలయం నందు లభించే మాస్టరు కాపీతో సరిచూసుకోవలెను మరియు టెండరు దారు(లు) అందుకు కట్టుబడి ఉండాలి. ఇందుకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్‌లు పరిశీలించబడవు.
డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (Co.Ord), వాల్తేరు
PR-220/J/18-19

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఇంజనీరింగ్ పనులు
1) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-17-2018, తేదీ. 04.07.2018
పని పేరు: వాల్తేరు డివిజన్ యొక్క అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు విజయనగరం వారి పరిధీలో కి॥మీ 774.00 నుండి కి॥మీ 787.00 వరకు అప్‌లైను పైన మరియు కి॥మీ 790.00 నుండి కి॥మీ 792.00 వరకు డౌన్ లైనుపైన 15 కి॥మీ పొడవు కొరకు ప్రస్తుతమున్న 52/60KG 90 UTS రైల్స్ PSC-14 స్లీపర్లుపై వేయబడి ఉన్న వాటిని కొత్త 60KG 90 UTS రైల్స్‌తో ప్రస్తుతమున్న స్లీపర్లుపైన "త్రూ వెల్డ్ రిన్యువల్ (ప్రైమరి)నకు సంబంధించి మిసిలేనియస్ పి.వే పనులు.
పని విలువ సుమారు: ₹69,33,319.90, బయానా: ₹ 1,38,670/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 11 (పదకొండు) నెలలు
2) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-18-2018, తేదీ. 04.07.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు / శ్రీకాకుళం రోడ్ వారి పరిధీలో మెయిన్ లైనుపైన వంశధార నదిపైన వంతెన నెం. 1354 (అప్ & డౌన్) యొక్క వారిధి స్థంబాలు మరియు అడ్డు గోడలకు సంరక్షణ పనులకు రిపేర్లు.
పని విలువ సుమారు: ₹ 1,82,61,777.40, బయానా: ₹ 2,41,310/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు
3) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-19-2018, తేదీ. 04.07.2018
పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/విజయనగరం వారి పరిధిలో మెయిన్ లైను నందు కి॥మీ 815/33 నుంచి కి॥మీ 816/23, కి॥మీ 811/11 నుంచి కి॥మీ 811/35, కి॥మీ 801/21 నుంచి కి॥మీ 802/13, కి॥మీ 789/35 నుంచి కి॥మీ 790/33, కి॥మీ 815/34 నుంచి కి॥మీ 816/24, కి॥మీ 811/12 నుంచి కి॥మీ 811/36, కి॥మీ 801/22 నుంచి కి॥మీ 802/14, కి॥మీ 789/36 నుంచి కి॥మీ 790/32, కి॥మీ 824/1 నుంచి కి॥మీ 825/7, కి॥మీ 826/9 నుంచి కి॥మీ 827/1, కి॥మీ 824/2 నుంచి కి॥మీ 825/8, కి॥మీ 826/8 నుంచి కి॥మీ 827/10, RV లైనుపైన కి॥మీ 451/15 నుంచి కి॥మీ 451/25, కి॥మీ 457/17 నుంచి కి॥మీ 458/19, కి॥మీ 451/16 నుంచి కి॥మీ 451/30, కి॥మీ 457/18 నుంచి 458/14 మధ్యన కటింగ్స్‌లో డ్రైయిన్ రిపేర్లు, ప్రక్క వాలులు (సైడ్ స్లోప్స్) ఈజింగ్ ద్వారా కటింగ్ సెస్సునకు రిపేర్లు.
పని విలువ సుమారు: ₹ 1,34,75,769.65, బయానా: ₹ 2,17,380/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు
4) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-20-2018, తేదీ. 04.07.2018
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో అప్ లైను నందు కి॥మీ 774.00 కి॥మీ నుండి కి॥మీ 787.00 వరకు మరియు డౌన్ లైను నందు కి॥మీ 790.00 నుండి కి॥మీ 792.00 వరకు 15 కి॥మీ పొడవునకు ప్రస్తుతమున్న 52/60KG 90 UTS రైల్స్ PSC-14 స్లీపర్లు పైన వేయబడినవి కొత్త 60KG 90 UTS రైల్స్‌ను ప్రస్తుతమున్న స్లీపర్లు పైన "త్రూ వెల్డ్ రిన్యువల్ (ప్రైమరీ)కి సంబంధించి సీనియర్ డివిజనల్ ఇంజనీరు/ఈస్ట్/వాల్తేరు వారి పరిధీ నందలి పలాస-విశాఖపట్నం సెక్షన్‌లో కాంట్రాక్టర్ వారి సెల్ఫ్ ప్రొఫెల్లెడ్ రైల్-కమ్-రోడ్ మొబైల్ ఫ్లాష్ బట్ వెల్డింగ్ ప్లాంట్ ఉపయోగిస్తూ ఫ్లాష్‌బట్ వెల్డింగ్ కొరకు ఇండియన్ రైల్వే మాన్యువల్ స్థిరీకరించిన వెల్డెడ్ జాయింట్స్ యొక్క USFD పరీక్షతోపాటు కొత్త 60KG/90 UTS రైల్స్ యొక్క ఫ్లాష్ బట్ వెల్డింగ్.
పని విలువ సుమారు: ₹1,29,86,850/-, బయానా: ₹ 2,14,940/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 11 (పదకొండు) నెలలు
5) టెండరు ప్రకటన నెం. eT-East-WAT-21-2018, తేదీ. 04.07.2018
పని పేరు: వాల్తేరు డివిజన్‌లో వివిధ వంతెనలు కొరకు వంతెన వివరములు యొక్క ప్రతిపాదించిన కలెక్షన్ మరియు కంప్లీషన్ డ్రాయింగ్స్ యొక్క ప్రిపరేషన్.
పని విలువ సుమారు: ₹ 26,93,340/-, బయానా: ₹ 53,870/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 3,540/-, పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు
టెండరు ముగింపు తేదీ & సమయం: 14.08.2018న 1330 గంటలు (అన్ని టెండర్లు కొరకు).
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-223/J/18-19

# విజయభాను

## సంపాదకీయం

### వెలుగు చూస్తున్న జమిలి

జమిలి ఎన్నికలపై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను లా కమిషన్ కోరడంతో ఈ అంశం మళ్ళా చర్చానీయాంశమైంది. ఈ అంశంపై రాజకీయపార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా స్పందించడం సహజం. పార్లమెంట్, అసెంబ్లీలకు జమిలి ఎన్నికలు జరుగాలంటే- పార్లమెంట్‌లో మూడింట రెండువంతుల మెజార్టీతో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించాలె. రాష్ట్రాల్లో కనీసం సగం ధ్రువీకరించాలె. ఇప్పుడున్న పరిస్థితిలో రాజకీయ ఏకాభిప్రాయం లేకుండా రాజ్యాంగ సవరణ అసాధ్యం. పైగా ఇంతటి కీలకమైన అంశంపై ఎంత విస్తృత ఆమోదం సాధిస్తే అంత ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించినట్టవుతుంది. రాజకీయ పార్టీలు జమిలి ఎన్నికలకు సమ్మతి తెలిపినంత మాత్రాన సరిపోదు. ఆచరణలో తిరకాసులు పెట్టవచ్చు. ఉదాహరణకు- సమాజ్‌వాదీ పార్టీ జమిలి ఎన్నికలకు అనుకూలమంటున్నది. కానీ 2019 ఎన్నికలతో పాటే యూపీ అసెంబ్లీ ఎన్నికలు జరిపితే తమకు సమ్మతమంటున్నది. కానీ లా కమిషన్ రూపొందించి పత్రంలో చేసిన ప్రతిపాదన ప్రకారం- జమిలి ఎన్నికలు రెండు దశలుగా జరుగుతాయి. 2021 వరకు జరిగే అసెంబ్లీ ఎన్నికలను 2019 సార్వత్రిక ఎన్నికలతోపాటు జరుపుతరు. అంటే ఆయా రాష్ట్రాల పదవీకాలం తగ్గించవలసి వస్తుంది. ఆ తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికలు 2014 సార్వత్రిక ఎన్నికలతో జరుగుతయి. ఈ అసెంబ్లీల పదవీకాలాన్ని పొడిగించవలసి ఉంటుంది. యూపీ అసెంబ్లీ కాలాన్ని పొడిగించడానికి సమాజ్‌వాదీ పార్టీ ఇష్టపడదు. కాంగ్రెస్ పార్టీ కూడా రాజస్థాన్, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు వెంటనే జరుగాలని కోరుకుంటుంది. మిగతా రాజకీయపక్షాల సంగతి ఎట్లా ఉన్నా, టీఆర్ఎస్ అభిప్రాయం సూత్రబద్ధంగా ఉన్నదనవచ్చు. ఎన్నికల కోసం నాలుగు నుంచి ఆరు నెలల పాటు పాలనా యంత్రాంగాన్ని, భద్రతా సిబ్బందిని వినియోగించవలసి వస్తున్నది. ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుంది కనుక, అభివృద్ధి, సంక్షేమ కార్యకలాపాలు స్తంభించిపోతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరిపితే ఇబ్బందులు, ఖర్చు తగ్గుతుందనే ది టీఆర్ఎస్ అభిప్రాయం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటి నాలు గు ఎన్నికలు (1952, 1957, 1962, 196 7) పార్లమెంట్‌కు, అసెంబ్లీలకు ఒకేసారి జరిగా యి. అయితే 4వ ఎన్నికలో కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు, కేంద్రంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వం వాటిని రద్దుచేసింది. ఆ తర్వాత కాలంలో 1971లో ఇందిరాగాంధీ లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలకు వెళ్లారు. దీంతో ఎన్నికలు ఒకేసారి జరుపడమనేది లేకుండాపోయింది. జమిలి ఎన్నికలు జరుపాలనే ప్రతిపాదన చాలాకాలంగా ఉన్నది. 1995లోనే బీజేపీ అధ్యక్షుడు అద్వానీ ఈ ప్రతిపాదన చేశారు. 1999లో లా కమిషన్ జమిలి ఎన్నికలను సిఫార్సు చేసింది. ఎప్పుడూ ఏదో ఒక ఎన్నిక ఉండటం వల్ల ప్రభుత్వ కార్యక్రమా లు నిలిచిపోతున్నాయని ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు అన్నారు. ప్రధాని మోదీ ఈ అంశంపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. నీతి ఆయోగ్ కూడా తన నివేదికలో ఒకేసారి ఎన్నికలు జరుగాలని సూచించింది. తరచు ఎన్నికలు జరుగడం వల్ల ప్రజాజీవనానికి భంగం వాటిల్లుతున్నదని, ప్రభుత్వ ఉద్యోగులను, భద్రతా సిబ్బందిని నియోగించవలసి వలసి వస్తున్నదని పేర్కొన్నది. ఎన్నికల సందర్భంగా కులమత అంశాలను రెచ్చగొడుతున్నారని కూడా వివరించింది. రాజకీయ ఏకాభిప్రాయం సాధ్యమై, రాజ్యాంగ సవరణ జరిపితే, తాము ఒకేసారి నిర్వహించడానికి సిద్ధమని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఒకసారి గాడి తప్పిన తర్వాత- దేశం విస్తృతి, భిన్నత్వం దృష్ట్యా భారతీయ రాజకీ య వ్యవస్థలో ఒకేసారి ఎన్నికలు అనేది సంక్లిష్టమైపోయింది. ఒకేసారి ఎన్నికలు జరుపడమనేది ఆదర్శప్రాయ భావన. కానీ ఆచరణలో ఎంతవరకు సాధ్యమనేదే సమస్య. లోక్‌సభలో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోతే మధ్యంతర ఎన్నికలు రావచ్చు. ఇదే పరిస్థితి అసెంబ్లీలోనూ ఏర్పడవచ్చు. అయితే ప్రభుత్వాలు మధ్యలో కూలిపోయి ఎన్నికలు రాకుండా లా కమిషన్ ఒక విరుగుడును సూచించింది. ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మా నం ప్రవేశపెట్టినప్పుడే, ప్రత్యామ్నాయంగా ఎవరిపై విశ్వాసం ఉన్నదో కూడా ప్రతిపాదించాలె. అంటే ప్రత్యామ్నాయ ఏర్పాటున్నప్పుడే, ప్రభుత్వాన్ని కూల్చడం సాధ్యమవుతుంది. ఈ సూచన ఆచరణలో ప్రతికూల ఫలితాన్ని ఇవ్వవచ్చు. ప్రభుత్వాన్ని కూలదోసే విషయంలో ఉండే ఏకాభిప్రాయం, ప్రత్యామ్నాయం ఏర్పాటుపై ఉండకపోవచ్చు. దీనివల్ల ప్రభుత్వం మెజార్టీ కోల్పోయి కూడా (ప్రతిపక్ష అనైక్యత మూలంగా) అధికారంలో కొనసాగుతుంది. కానీ మెజార్టీ లేకపోవడం వల్ల తాను అనుకున్న విధానాలను అమలు చేయలేదు. అంటే పరిపాలించే శక్తిని కోల్పోతుంది. ఇది దేశానికి ప్రమాదకర పరిస్థితి.

## విద్యార్ధులకు ఏకరూప దుస్తులు పంపిణీ



విద్యార్ధులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్, మాజీ ఎంపీపీ

సబ్బవరం : మండలంలోని అంతకాపల్లి పంచాయితీలోని రావలమ్మపాలెం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళ వారం విద్యార్ధులకు ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమం జరిగింది. పంచాయితీ సర్పంచ్ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొని వారు చేతుల మీదుగా విద్యార్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చొక్కాకుల గోవింద మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్ధులను కోరారు.

తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి.జ్యోతి, మాజీ ఆర్ఇసిఎస్ డైరక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్ధినీ, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికప్రాంతంలో హెచ్‌పిసియల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్




గాజువాక: పారిశ్రామిక ప్రాంతంలో హెచ్‌పిసియల్ అధ్యర్యంలో స్వచ్ఛభారత్ పక్షోత్సవాల సంధర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్కాపురం మరిడిమాంభగుడి వద్దనుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ శ్రీహరిపురం వరకు కొనసాగింది. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో విధిగా అందరూ పాల్గొని ఆరోగ్యవంతమైన దేశంగా తీర్చిదిద్దాలని, అలాగే విశాఖను అరోగ్యవంతమైన విశాఖగా తయారు చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలే కాకుండా సమాజసేవలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న హెచ్‌పిసియల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. హెచ్‌పిసియల్ యాజమాన్యం మాట్లాడుతూ చుట్టుప్రక్కల ప్రాంతానికి అన్ని విధాలుగా అభివృద్ది పర్చేందుకు అనేక సంక్షేమకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, జీవీయంసీ కి వాహనాలను, చెత్తతొట్టెలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్ధులు, హెచ్‌పిసియల్ పిఆర్ఓ శర్మ, జోన్-4జెడ్సీ రమణమూర్తి, ఎఎంహెచ్ఓ మురళీమోహన్, సిబ్బంది, తెదేపా నాయకులు మజ్జిసోమేష్, జోజి, శీరం పైడిరాజు, కె. ప్రభావతి, వివిధ వార్డుల అధ్యక్షులు, కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్పీల సమస్యలు పరిష్కరించాలని వినతి


నాతవరం : మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న విఆర్‌పి సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నాతవరం ఎంపిడిఒ యాదగిరీశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వీఆర్పీలు మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు మిగిలిన ఉపాధి హామీ సిబ్బంది వలె పిక్సిడ్ టేన్యూర్ ఎంప్లాయిస్‌గా గుర్తించాలన్నారు.

గౌరవ ప్రధమైన కనీస వేనం రూ.18వేలు నిర్ణయించాలన్నారు. క్షేత్ర సహాయకులు నియామకాలను, సర్వీసు నిబంధనలను జిల్లా కలెక్టర్ పరిధిలోనికి తీసుకొని రావాలన్నారు. తద్వారా గ్రామీణ అభివృద్ధిలో వారు ప్రభుత్వ ఆదేశాలతో అనుగుణంగా పనిచేయుటకు అవకాశం కల్పించాలన్నారు. క్షేత్ర సహాయకులు సంక్షేమం కొరకు ప్రభుత్వం వారు తీసుకొని నిర్ణయాలలో క్షేత్ర సహాయకుల రాష్ట్ర యూనియన్ వారికి ప్రాతినిద్యం కల్పించాలని కోరారు. పై సమస్యలను నెరవేర్చి క్షేత్ర సహాయకుల కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు.

### ఈనెల 15న

## శ్రీ భువనేశ్వరీ అమ్మవారికి గోరింటాకు పత్రితో అధివాసం



విశాఖపట్నం: శ్రీ భువనేశ్వరి అమ్మవారి 90వ అధివాస మహోత్సవములు ఈనెల 15న గోరింటాకు పత్రితో మణిపురం యాత పాలెం గ్రామం, ఆరిపాక పంచాయితీ, సబ్బవరం మండలంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ట్రస్టు అధినేత ఓంకార్ ఋషి ఒక ప్రకటనలో తెలిపారు.

గోరింటాకు మానుచెక్క వలన కషాయం, చువర్ణం, శరీరంకు రాస్తే మేలు కలుగుతుందని అన్నారు. పాండు రోగం, కుష్టువ్యాధి, చర్మవ్యాధులకు ఈ గోరింటాకు పత్రి వాడితే మంచి ఫలితం ఇస్తుందన్నారు.

గోరింటాకు కషాయం కాలిన గాయంపై పూస్తే గాయం నయమవుతుంది. తల వెంట్రుకలు, గోళ్ళు, తలనొప్పి, అరికాళ్ళ మంటలకు దివ్వ ఔషధంలా పని చేస్తుందని ఓంకార్ ఋషి తెలిపారు.

అమ్మవారికి పూజలు నిర్వహించే భక్తులు చీర, జాకెట్టు, ఫలాలు, పంచామృతాలు, పసుపు, కుంకుమ, దినుసులు తెచ్చుకొని అమ్మవారికి సమర్పించి అమ్మ కృపకు పాత్రులు కావలెనని కోరారు.

## సమయం

### "ప్రేమ పంట"

ఆ: తగిలితే మంట
తగలకుంటే తంట
ఇదే ప్రేమ గంట
నా గుడిలోన గుస, గుసల మ్రోత
నా గుండె పైన గంటల గోష ...॥త॥
అ: నక్కె మోపదునుగుంది.
నాగలెమో నడి వయస్సులుంది.
కౌలకెమో! భూమినిస్తే
నా జతగిత్తలను రచ్చగొట్టి..రంకేలేసి
పంట భూమిగ చేస్తాను.
ఇస్తావా! ఇస్తావా! భూమినేమో!
కౌలకిస్తావా!... కౌగలిస్తాను.
విత్తనాలను వెదజల్లుతాను ...॥త॥
ఆ: పంటను పండించి...ఫలసాయం
అందిస్తే.. అందిస్తే.. ఇస్తాను.. ఇస్తాను
బూరెలు... గారెలు... తిన్పిస్తా... తిన్పిస్తా!
పరమాణ్ణ భోజనం వడ్డిస్తా.. వడ్డిస్తా! ...॥త॥
అ: బూరెలు... గారెలు
ఇవ్వోద్దూ... ఇవ్వోద్దు!
నా కడ్పు పెంట చెయ్యోద్దు... చెయ్యోద్దు...
పరమాణ్ణ భోజనం అసలు వద్దు.
పెరుగన్నం తిన్పిస్తే. తిన్పిస్తే... చాలు.. చాలు
చల్ల.. చల్లగుంటుంది.
నిదురేమోపడ్తుంది.. హాయి.. హాయిగా... ...॥త॥
ఆ: నిదురలోన డ్యూయెట్లోన్నో!
వేసుకోవచ్చు... దూర.. దూర తీరాలను
పకృతి.. అందాలను తిలకించొచ్చు.
గదిలోన గంటలకాలం వెలగబెట్టొచ్చు... ...॥త॥

...కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి :త్రయోదశి మ.1.45; మృగశిర రా.12.16; ఉ.వ.6.52ల 8.23.

బుధవారం 11-07-2018

**మేషం :** వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు.ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు అవసరం. అనవర ప్రయాణాలు, ఖర్చులు అధికం. కోపతాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియ తములను దూరం చేసుకుంటారు. యాధృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **వృషభం :** వృత్తి వ్యాపారాల యందు మంచి ధనలాభం, నూతన వ్యక్తులతో పరిచయాలు, దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి. **మిథునం :** శారీరక అలసట, అనవసరపు ప్రయాణాలు, ప్రయాణాల వలన అలసట, చిరాకు కలుగును. మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి. **కర్కాటకం :** ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసు కుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి. **సింహం :** ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు. **కన్య :** కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఒత్తిడి ఎదుర్కొ నవలసివస్తుంది. **తుల :** చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం. **వృశ్చికం :** ఆర్ధిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. **ధనుస్సు :** కొత్త వారితో పరిచయాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారు లకు అనుకూలం. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్ధులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి..

# కొబ్బరితో కోటి లాభాలు

మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పుడు కొబ్బరికాయకు ఎందుకు ఉండకూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు.

జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వ ర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగనున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు.

సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది.

కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకారార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతి శయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడివున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబె%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట.

కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కునే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి.

పోషకాలతో కూడిన ఆహారాన్ని, పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతొంది. అందుకే దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

విజయవాడలో సదస్సు


విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజ సిద్ధమైన కొబ్బరి నీళ్ల తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

## సంకీర్తన

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2.

అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు.



సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు.

కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే.

వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## భూసార పరీక్ష ధృవపత్రాలు అందజేత

గొలుగొండ : మండలంలో మంగళవారం పప్పుశెట్టిపాలెం, జోగుంపేట గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మధుసూధనరావు గతంలో భూసార పరీక్షలు నిర్వహించిన ధృవపత్రాలను రైతులకు అందించారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంతో
READY TO OCCUPY FLATS
విశాఖపట్నం, బౌడారా రోడ్డులో మనోరమా థియేటర్ ప్రక్కన ప్రధానమంత్రి ఆవాసయోజన పథకంతో, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్‌తో గల ఫ్లాటు 2.67 లక్షల సబ్సిడీతో లభించును. సొంతగృహం లేనివారు మాత్రమే అర్హులు. కావలసిన వారు పరిశీలించి బుక్ చేసుకోగలరు.
STC PVT. LTD.
Visakhapatnam.
63010 38815
63010 31410
86889 26966
0891-2722459

# వాటర్ ఫిల్టర్ వితరణ



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయానికి మార్వాడీ యువ మంచ్ వాటర్ ఫిల్టర్ వితరణగా మంగళవారం అందజేశారు. ఇటీవల యువ మంచ్ చేపట్టిన సామాజిక కార్యక్రమాల్లో భాగంగా వివిధ ప్రాంతు నుండి ఎస్పీ కార్యాలయానికి పిర్యాదులు ఇచ్చేందుకు సామాన్యులు వస్తున్నారు. వారి దాహార్తి తీర్చేందుకుగాను 10వేల రూపాయల విలువ గల ఫిల్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ.వై. వి.శేషు, రార్వాడీ యువ మంచ్ అధ్యక్షులు మనోజ్‌కుమార్ సిద్ధార్థ దాల్మియా, గోవిందరాం మరియు ఇతర సభ్యులు హాజరైయ్యారు.

# అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై ఆగ్రహం

- కేంద్రాల పనితీరు మెరుగుపర్చకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- నిర్వహణ లోపాలకు సిడిపిఓలు, సూపర్‌వైజర్లే బాధ్యత వహించాలి
- శాశ్వత భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సృజన



విశాఖపట్నం : జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పనితీరుపై జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సృజన తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపర్చకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిడిపిఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో సమావేశమై అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన బాల బాలికలకు, గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేసి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో 1966 అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడమైందన్నారు. అయితే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది అలక్ష్య వైఖరి వల్ల ఈ కేంద్రాల నిర్వహణలో పలు ఆరోపణలు వస్తున్నాయని ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు సిడిపిఓలు, సూపర్‌వైజర్ల పర్యవేక్షణా లోపమే ప్రధాన కారణమన్నారు. ప్రస్తుతం ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుదీకరణ తదితర సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పథక సంచాలకులు చిన్నయాదేవి, టి.వి.సూర్యప్రకాష్, ఎస్.ఇ వి.రవి కుమార్, వేణుగోపాల్, బి.కృష్ణకుమారి, శ్రీనివాసరావు, సిడిపిఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్లు

**పనులు పరిశీలించిన జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి**



కంచరపాలెం : పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో కడుపు నిండ బోజనం అందించే లక్షంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న అన్న క్యాంటిన్ లు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ఈ మేరకు బుదవారం ఉదయం ప్రారంభం కానున్న అన్న క్యాంటిన్ ల పనులను జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈ మేరకు జీవీఎంసీ పరిధి లో మొత్తం 21 అన్న క్యాంటిన్ నిర్మాణ పనులు ప్రారంభం కాగ జోన్ పరిదిలో మొత్తం 4 అన్న క్యాంటిన్ నిర్మాణ పనులను జీవీఎంసీ అదికారులు చెపట్టడం జరిగిందన్నారు. అందులో శ్రీహరిపురం జీవీఎంసీ ఆస్పత్రి , మూలగడ పంప్ హస్, అర్ .అండ్ .బి కూడలి పౌర సరపరాల శాఖ గుడౌన్స్, వై.ఎస్.ఆర్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ తదితర ప్రాంతల్లో అన్న క్యాంటిన్ లు నేడు నగర ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇందులో బాగంగా ఆర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న అన్న క్యాంటిన్‌ను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ -4 ఈఈ నర్సింహరావు, వర్క్స ఎ.ఈ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల అభివృద్ధి సంక్షేమమే హెరిటేజ్ డెయిరీ ధ్యేయం

**డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు**



అచ్యుతాపురం: పాడిరైతుల అభివృద్ధి, సంక్షేమమే హెరిటేజ్ డెయిరీ ధ్యేయమని హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. మంగళవారం మండలంలో ఏరికిరెడ్డిపాలెం గ్రామంలో పాడి రైతులకు రూ.1,55,000లు ఏరువాక బోనస్‌ను డెయిరీ మేనేజర్ శేషు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ మిగిలిన డెయిరీల కంటే అధికరేటు ఇస్తూ పాడిరైతుల అభివృద్ధికి తోడ్పడు తుందన్నారు. డెయిరీలో ట్రస్టులో సభ్యత్వం వున్నవారు సాధారణ మరణ బీమా రూ.25వేలు, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.2లక్షలు మరణ బీమా వర్తిస్తుందన్నారు. పశువుల దాణాలో సబ్సిడీ, పశువుల ఇన్స్యూరెన్సులు సబ్సిడీ లభిస్తుందన్నారు. పాడి రైతుల పిల్లలు 10వతరగతి 90శాతం పైబడి మార్కులు వచ్చిన వారికి రూ.2వేలు స్కాలర్‌షిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ బి.అప్పారావు, జి.పెంటారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో రైతుబజార్‌తో పాటు కోల్డు స్టోరేజి నిర్మించాలి

**సిపిఎం నాయకులు డిమాండు**



దేవరాపల్లి : దేవరాపల్లిలో రైతు బజారుతో పాటు కోల్డ్ స్టోరేజి నిర్మించాలని సిపిఎం పార్టీ డిమాండు చేసింది.మంగళవారం స్థానిక కూరగాయల మార్కెట్టులో సిపిఎం నాయకులు పర్యటించి కూరగాయల ధరలు ,రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు పండించే కూరగాయల పంటలను పరిశీలించారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి .వెంకన్న మాట్లాడుతూ దేవరాపల్లి కూరగాయల మార్కెట్టులో రైతులు పండించిన కూరగాయలకు సక్రమైన మార్కెట్ సౌకర్యం లేక దళారుల చేతుల్లో మోసపోతున్నారన్నారు. ఈ ప్రాంతం భూములు కూరగాయల పంటలకు అనువైనవిగా ఉండడంతో రైతులు విస్తృతంగా పంటలు పండిస్తున్నారని ;ఐతే వాటికీ సరైన గిట్టుబాటు ధర లేదు కదా కనీసం పెట్టుబడి ఖర్చులు రాక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పట్టణా ప్రాంతాలు నుంచి వచ్చిన వ్యాపారాలు సిండికేటు అయి నచ్చిన ధరలకు కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. ప్రక్క మండలం కె .కోటపాడు లోని సంతపాలెంలో రైతు బజర్ ఉండటం వలన అక్కడ రైతులకు కొంత ప్రయోజనం ఉందన్నారు .ఇక్కడ ఇక్కడ ఏ పంటలు పండిన పంటలు చేతికి అందేసరికి ధరల పడిపోతున్నాయని, అప్పుల చేసి పెట్టిన పెట్టుబడులకు కష్టాలే మిగులుతున్నాయని రైతులు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకువచ్చారు .ప్రభుత్వం తక్షణమే స్పందించి దేవరాపల్లిలో రైతు బజర్ ఏర్పాటు చేసి ,కోల్డ్ స్టోరేజి నిర్మిచడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని వెంకన్న అన్నారు. ఈయన వెంట కర్రి దేముడు ,జె .సన్నిబాబు, కె. అప్పలనాయుడు, లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జన్మించిన ప్రతి శిశువు... మన కుటుంబమే! : జిల్లా కలెక్టర్



విజయనగరం: భగవంతుని వరంతో జన్మపొందిన ప్రతి శిశువు ఈ లోకంలో తల్లిదండ్రులప్రేమ, లాలిత్యం పొందగలగాలని అప్పుడే మానవత మనలో ప్రస్పుటిసుతందని జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ అన్నారు. మంగళవారం కలక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి ఏజన్సీ ఆధ్వర్యంలో జరిగిన దత్తత పరిచ వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనిరాధరణకు, నిర్లక్ష్యానికి గురికాబరాదనే లక్ష్యంతో పటిష్టమైన చట్టాలను ప్రభుత్వ ఏర్పరిచి అన్ని జిల్లాల్లో శిశు విహార్‌లను ఉర్పరిచిందని తెలిపారు. వివిధ కారణాల వల్ల వదిలి వేయబడిన, నిరాధరణకు గురికాబడిన శిశువుల పోషణ సౌకర్యాలు ఈ కేంద్రాలు కల్గిస్తాయని తెలి పారు. దేశంలో వివిధ కారణాల వల్ల పిల్లలు కలగని కుటుంబాలు విచ్ఛిన్నమవ్వడం, విడాకులు తీసు కోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం మం వింటు న్నామని అలాంటి వారు జన్మపొందిన ప్రతీ శిశువు మనకు జన్మించిన వారే అనే విశాల భావన ఏర్పరు చుకుని ఇలువంటి శిశువులను దత్తత తాసుకుని వారికి తల్లిదండ్రులు లేని లోటు తీర్చగలిగితే ఆ దంపతుల జీవితం, శిశువుల జీవితాలను కూడా నిజమైన సార్థకత పొందుతా యన్నారు. దత్తత పొందిన బాలలను ఎట్టి పరిస్థితు ల్లోను నిరాదరణకు గురిచేయ రాదనిఅన్నారు. ప్రభు త్వం ఆడపిల్లలకు ఇస్తున్న అనేక సౌకర్యాల వల్ల సమాజంలో స్త్రీ శిశువుల పట్ల నిరాధరణ తగ్గిందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ జె.సీతారామారావు మాట్టాడుతూ దత్తత మనలోని భావోద్వేగానికి సంబంధించిన అంశమని అనేక కారణాల వల్ల దత్తత తీసుకున్నా వారిని మానసిక సంఘర్షణకు గురిచేయకుండా సొంతబిడ్డలప్టల చూపిన ప్రేమ చూపించి వారికి మంచి భవిష్యత్ ఇచ్చిన నాడు నిజమైన ప్రేమకు అర్ధమని అన్నారు. అందుకే దత్తత ఇచ్చిన వారు, తీసుకున్నవారూ నైతిక విలువలు కల్గివుండాలన్నారు. రాష్ట్ర శిశు రక్షణ కమిటి సభ్యులు కేసరి అప్పారావు మాట్లాడుతూ శిశువులు వద్దనుకున్న వారు శిశు విహార్‌కు ఇవ్వవచ్చని, చట్టరపకారం దత్తత తీసుకోవడానికి 7 నిబంధనలున్నాయన్నారు. జిల్లాలో 70 మంది శిశువులను దత్తత పొందేందుకు వేచివునానరని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు రక్షణ కమిటి చైర్మన్ వి.లక్ష్మణ్, హెచ్.ఓ.డి., సామాజిక కార్యకర్త విశ్వభూషణం, విశు గృహ మేనేజర్లు , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పి.డి. బి.వసంతబాల, డి.సి.పి.ఓ బి.హెచ్ లక్ష్మీ. జిల్లా రిజిస్ట్రర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళాలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రముఖ గైనాలజిస్ట్ డాక్టర్ ఎ.నిర్మల



**మహిళాలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నిర్మల**

మాధవధార : మహిళాలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ గైనాలజిస్ట్ డాక్టర్ ఎ.నిర్మల అన్నారు. 39వ వార్డు మాధవధారలోగల మాధవ మేన్‌సన్ అపార్టుమెంట్‌లో మహిళా అరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని మాధవధార ఐద్వా అద్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన అమె మాట్లాడుతూ మహిళలు ఒత్తిడికి గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు నిత్యం ఒక గంట పాటు వ్యాయామం చేయ్యాలని సూచించారు. అదేవిదంగా ప్రస్తుత పరిస్దిలలో మహిళలకు బ్రాస్ట్ క్యాసర్ వేధిస్తుందని అన్నారు. క్యాసర్ ధరికి చేరకుండా చూసుకోవాలని సూచించారు. పలు మెడిషన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిదంగా 40 యేళ్లు దాటిన మహిళలు ఒత్తిడికి దూరంగా ఉండాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పిల్లలల్లో వస్తున్న మార్పులను గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూమారు 50 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవధార ఐద్వా నాయకులు ఎస్.అమ్మలు, పి. శ్రీదేవి, కె.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# తొట్లకొండలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన





భీమునిపట్నం : భీమిలి మండలం కె.నగరప్పాలెం పంచా యతీ ఆంద్ర ప్రదేశ్ టూరిజం శాఖ ఆద్వర్యంలో 1341.90 లక్షల తో తొట్లకొండ లో బుద్ధిస్ట్ సెంటర్, స్కాపింగ్, పార్కింగ్ , ఓపెన్ ధియేటర్ ,ఓపెన్ మెడిటేషన్ సెంటర్ మొదలగు పనులకు మంగళవారం సాయంత్రం మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అదిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ,గంటా ప్రతినిధి చిక్కాల విజయబాబు, మండల ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణిఅనీల్ ప్రసాద్, పశు గాణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, ఆంద్రప్రదేశ్ టూరిజం శాఖ అధికారులు గరికిన కింగ్, భీమిలి డివిజన్ టి.డి.పి. అద్యక్షులు గంటా నూకరాజు,గిడుతూరి శ్రీనివాసరావు, కారి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆందోళన చెందవద్దు

గొలుగొండ : పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆందోళన చెందవద్దని మండల విద్యాశాఖాధికారి జివి ఎం.నాగేంద్ర తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు మండలాలకు స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం తయారు చేసి అన్ని పాఠశాలలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న నిర్వాహకులు విద్యార్థులకు వడ్డించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అంతే తప్పా నిర్వాహకులను తొలగించలేదని స్పష్టం చేశారు. త్వరలో గౌరవ వేతనాలు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా ఉన్నతాధికారుల నుండి తమకు ఆదేశాలు అందాయని తెలిపారు.

# రైస్ మిల్లు కార్మికుల చర్చలు ఫలప్రదం

యానాం : యానాం రైస్ మిల్లు కార్మికులు, యాజమాన్యంకు మధ్య జరిగిన చర్చలు ఫలప్రదం అయ్యాయి. మంగళవారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు అద్యక్షతన రైస్ మిల్లు యాజమాన్యం, కార్మికుల మధ్య సుమారు మూడుగంటలపాటు జరిగిని నూతనవేతన ఒప్పందంపై జరిగిన చర్చలు ఎట్టకేలకు ఫలప్రదం అయ్యాయి. కార్మికులు 70శాతం నూతన వేత ఒప్పందం అమలు జరగాలని డిమాండ్‌చేయగా దీనికి యాజమాన్యం నిరాకరించడం దీంతో కార్మికులు జూన్ 21 నుండి ఈనెల 10 వరకు సమ్మె చేయడంతో ఇరువురి మధ్య పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు ఒప్పందం రావడానికి చర్చలు జరపగా ఇది ఒక కొలికిరావడం జరిగింది. కార్మికులు కోరుతున్న డిమాండ్లు న్యాయపరమైనవి అయినప్పటటికీ, పరిశ్రమలు ఆర్థిక పరిస్థితులు దిగజారిపోవడం మరోపక్క ప్రభుత్వ రాయితీలు ఎత్తివేయడం శాపంగా మారడంతో యానాంలో ఉన్న 11 రైస్ మిల్లులకుగాను దఫదఫాలుగా 9 రైస్ మిలులలు మూతపడ్డాయి దీంతో ఉన్న రైస్ మిల్లులను నిలబెట్టుకొనేందుకు యాజమాన్యం కార్మికులు పరస్పరం సహకరించుకోవాలని మంత్రి మల్లాడి చేసిన విజ్ఞప్తులను ఇరువురు అంగీకరించడంతో ఎట్టకేలకు 8 శాతం నూతన వేతనం ఇవ్వాలని అంగీకరించారు.

పరిపాలనాధికారి సమక్షంలో ఈ చర్చలు సుఖాంతం అయ్యాయి. దీంతో కార్మి కులు విధులకు హాజరవ్వాడానికి అంగీకరిం చారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లుల యాజ మాన్యం కంచెర్ల చిన్నబాయి. దుర్గాప్రసాద్, కార్మిక నాయకులు దున్నా చక్రవర్తి, కె. రవిబాబు, తిరికొటి శ్రీనివాస్, కె. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చదరంగంలో విద్యార్థుల ప్రతిభ

యానాం : రీజియన్ స్కూల్ గేమ్స్ చదరంగం పోటీలలో యానాం పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు చదరంగం పోటీలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నట్లు స్కూల్ హెచ్‌ఎం జి బాలజీ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో జరిగిన పోటీలలో చదరంగంలో అండర్ 14, 17 విభాగలలో బాలురు, బాలికల విభాగాలలో మొదటి స్థానం సాధించారన్నారు. అండర్ 14 బాలుర విభాగంలో గిడ్ల జాని, వి అబ్రహం, వి. వికాస్, అండ్ 14 బాలికల విభాగంలో నల్లా చైతన్య దేవి ప్రథమ, ఎ. సత్యభాస్కర్, ఐ ఇందు ద్వితియ, తృతీయ స్థానాలు సాధించారు. అండర్ 17 బాలుర విభాగంలో పెదపాటి దివ్య నీలిమా, ఎ, రెహమాన్, ఎన్, కుసుమ ప్రథమ, ద్వితియ, తృతీయ స్థానాలు సాధించారన్నారు. విజేతలను స్కూల్ చైర్మన్ చింతావెంకట రామయ్య, పి. విష్ణుమూర్తి, పి. తాతబ్బాయి, అనాల వీరభద్రరావు, బొట్టా శ్రీనివాసులు, అభినందించారు.

# 20 యానాం జిప్‌మేర్ స్థల బదలాయింపు

## - మంత్రి మల్లాడి



యానాం : యానాం నియోజకవర్గంలో ఎంతో ప్రతాష్టాత్మంగా నిర్మించనున్న జిప్‌మేర్ బ్రాంచ్‌కు సంబందించిన నిర్మాణస్థలాన్ని ఈనెల 20వ తేదీన బదలాయింపు జరుగుతుందని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో జరిగిన సమీక్షాసమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో పాటు పిప్‌మేర్ ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లాడి మట్లాడుతూ యానాంకు సంబంధించిన నిర్మాణ స్థలాన్ని 20న బదలాయించి జిప్‌మేర్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరుగుతుందన్నారు. వీటితో పాటు యానాం ప్రభుత్వాసుపత్రి అప్‌గ్రేడేషన్, శిధిల స్థితిలో ఉన్న సబ్‌జైల్ కూల్చివేత, స్థల బదలాయింపు జరగుతుందన్నారు. యానాంలో జిప్‌మేర్ బ్రాంచ్ నిర్మాణం పూర్తయ్యేసరికీ ప్రతి 15 రోజులకు ఒక్కొక్క స్పెషలిస్ట్ ఆసుపత్రికి వచ్చి రోగులకు సేవలందించడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు ఆయన చెప్పారు. ఈ సామవేశంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ, జిప్‌మేర్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా మహలక్ష్మీమ్మ తీర్థం

యానాం: యానాం గ్రామదేవత మహలక్ష్మీమ్మ తీర్థం వైభవంగా జరిగింది. స్థానిక ద్రాక్షారాం రోడ్డు మార్గంలోని మహలక్ష్మీమ్మ ఆలయంలో దేవస్థాన కమిటీ చైర్మన్ కె. ఉమాశంకర్ సభ్యుల సమక్షంలో వేదపండితులు మహలక్ష్మీమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు బారులుతీరి పూజలు నిర్వహించగా స్థానిక చిన్నా సెంటర్‌లోని అంగన్ గుడి వద్ద జాతరను గరగనృత్యాలు, డప్పు వాయిద్యాలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహలక్ష్మీమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆ ప్రాంతం జనసందోహంతో నిండిపోయింది.

# బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి



గాజువాక: బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పారిశ్రామికప్రాంత శ్రీ మహాలక్ష్మి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు అర్దాలరాము డిమాండ్ చేసారు. మంగళవారం బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ ఆద్వర్యంలో రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు పారిశ్రామిక ప్రాంతంలోని భవన నిర్మాణ కార్మికులు జిల్లా లేబరు కమీషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కోంటున్నారని ప్రభుత్వం సమస్యలను పరిష్యరించకుండా నిర్లక్ష్యదోరణి అవలంభిస్తుందని విమర్శించారు. ఏపీలో సుమారు 2లక్షల పై చిలుకు కార్మికులు 60సం.లు పూరైయి, గుర్తింపు కార్డులు రద్దు అవుతున్నప్పటికీ వారికి చట్టం ప్రకారం ఇవ్వవలసిన నెలవారి ఫింఛన్‌లు ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. చంద్రన్న భీమా పేరుతో భవన నిర్మాణ కార్మికులకు ఉన్న సౌకర్యాలకు తిలోదకాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. గుర్తిపు కార్డుల నమోదు పేరుతో లేనిపోని నిబంధనలను పెడుతున్నారని ఆగ్రహాం వ్యక్తం చేసారు. ఇతర రాష్ట్రాలలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని కాని ఏపీలో మాత్రం భవన నిర్మాణ కార్మికులు అన్యాయానికి గురవుతున్నారని విమర్శించారు. కార్మిక చట్టానికి రక్షణ కల్పించి, భవన నిర్మాణ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కంబాల సింహాచలం, కార్యదర్శి గుల్లలరాజు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వృధా చేయడం కన్నా ఆకలి తీర్చడమే మిన్న

భీమునిపట్నం: మిగిలిన అన్నం వృధా చేసేకంటే ఇంకొకరి ఆకలి తీర్చడంలోనే ఆనందం ఉందని వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక కొండపేటలో నివాసం ఉంటున్న గండి ప్రసన్నకుమార్ నూతన గృహప్రవేశం సందర్భంగా ఫంక్షన్ లో ఏర్పాటు చేయగా మిగిలిన భోజనంను భీమిలి నవజీవన్ అనాధ ఆశ్రమం నకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇది వరకు ఎక్కడ ఫంక్షన్ కార్యక్రమాలు జరిగిన చాలా మిగిలి వృధా అయిపొయేవని ఇప్పుడు ఈ సంస్థ ద్వారా అనాధల ఆకలి తీర్చుతున్నట్లు చెప్పారు. వృధాగా పడవేసే బదులు ఈవిధంగా ఆకలి తీర్చడంలోనే ఆనందం ఉంటుందని తెలిపారు. ఇందుకు మణికంఠ స్వీట్స్, విజయవాడ జయరాజు పాత్రలు ఏర్పాటు చేసినందుకు అదేవిధంగా అశిన్ రియల్ ఎస్టేట్ అధినేత వర్మరాజు వాహనం ఏర్పాటు చేసినందుకు సంస్థ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మోహిత్ రెడ్డి, చిన్నారావు, సూరి తదితరులు పాల్గొన్నారు.

# అతివేగం ఆపండి ప్రాణాలు కాపాడండి - కాపాడుకోండి

## - డిఎస్‌పి సిహెచ్ రామారావు

పెద్దాపురం: ప్రజల ప్రాణాలు ప్రమాదాలనుండి కాపాడడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టిన వాటిని నియంత్రించడం పోలీసులకు ఒక సవాలుగా మారిందని పెద్దాపురం డిఎస్‌పి సిహెచ్ రామారావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలవలన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, దానికి వాహనదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని అన్నారు. ఆటోలలో ఎక్కువ మంది ప్రయాణంపై కేసులు నమోదుచేయడం, లారీలు, టిప్పర్ల వేగంపై నియంత్రించడం జరుగుచున్నదని తెలిపారు. ఇటీవల మోసాలు, దొంగతనాలు ఎక్కువయ్యాయని బ్యాంకు నెంబర్లు ఇతరులకు తెలియకుండా జాగ్రత్త పడాలని కోరారు. యాత్రలకు, శుభ కార్యాలయాలకు ఇతర ప్రాంతాలలో అధిక సమయం ఉన్నప్పుడు వాక్‌డ్ హౌస్ మానెటరిగి విధానాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసులకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. ప్రతికాలేజీలోను ర్యాగింగ్‌పై అవగాహన సదస్సులు నిర్వహించబడునని డిఎస్‌పి తెలిపారు. అతివేగంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగునని డిఎస్‌పి రామారావు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వైఆర్‌కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకం

తాళ్లరేవు: లయన్స్ ఆధ్వర్యంలో పటవల ఇబిసి కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కొత్తూరి కాశీ ఈశ్వరుడు, గుడాల నానీలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకోసం మొక్కల పెంపకంతోనే సాధ్యం అని తాళ్లరేవు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పొత్తూరు కాశీఈశ్వరుడు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సుమారు వివిధ రకాల 30 మొక్కలు నాటారు. నాటిని ప్రతి మొక్కను విద్యార్థులకు దత్తత ఇచ్చారు. చదువుతోపాటు వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులతోపాటుగా ఉపాధ్యాయులు కూడా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటిపల్లి దొరబాబు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సోడిసెట్టి రాఘవమ్మ, బి. పార్థసారథి, ప్రాధానో పాధ్యాయుడు అప్పారావు, శ్యామలా రాణి, గ్రామపెద్దలు తదితరుల పాల్గొన్నారు.

# 14 న రథ యాత్ర..

## పూరీ తరహా ఏర్పాట్లలో విశాఖ ఇస్కాన్




విశాఖపట్నం: ఆషాఢ శుద్ధ విదియ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని జులై 14 న ఒరిస్సాలోని పూరీ క్షేత్రంలో నిర్వహించే రథయాత్రను దేశవ్యాప్తంగా అదే రోజు అన్ని ప్రాంతాల్లోను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని విశాఖపట్నం ఇస్కాన్ శాఖ అధ్యక్షులు డాక్టర్ సాంబదాస్ తెలిపారు. మంగళవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత పదేళ్లుగా విశాఖలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ పర్యాయం మూడు రథాల పై ఊరేగింపు జారుగుతుందని తెలిపారు.

ఈ ఉత్సవంలో జగన్నాధ, బలభద్ర, సుభద్ర మూర్తులకు ప్రత్యేక రాధాలతో పాటుగా పరమాచార్యులు శ్రీల ప్రభుపాదుల విగ్రహ మూర్తి ఈ యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఇస్కాన్ విశాఖ ప్రతినిధి నిటాయి సేవిని మాత మాట్లాడుతూ ఈ యాత్ర శనివారం జులై 14 న సాయంత్రం 4 గంటలకు విశాఖపట్నంలోని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ఎదురుగా గల గాంధీ విగ్రహం నుంచి బయలుదేరి ఎల్ ఐసి భవన, డాబా గార్డెన్స్ జగదాంబ కూడలి మీదుగా వర్టర్ మెయిన్ రోడ్ మీదుగా గ్రీన్ పార్కు హోటల్, నుంచి సిరిపురం కూడలి వద్దగల గురజాడ కళాక్షేత్రంకు చేరుకుంటుందని తెలిపారు. రాత్రి 7 గంటల నుంచి ఈ దేవతా మూర్తులకు అత్యంత వైభవంగా ఆరాధనలు, భజనలు జరుగుతాయన్నారు. అనంతరం సుమారు 1008 వివిధ రకాల నైవేద్యాలతో పూజ చేయడం జరుగుతుందని, ఆపై భక్తులకు ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

ఈ ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా బెంగాల్ , ఒరిస్సా నుంచి వచ్చిన భజన మండలిచే భజన, నాదస్వరం, నామ సంకీర్తనలు, కోలాటం నృత్యాలు ఆకర్షణగా నిలుస్తాయని తెలియ చేసారు.

ఈ సమావేశంలో కార్యక్రమం కో ఆర్డినేటర్ నితాయి సేవిని, శాంతమ్‌దాసు, ఎం.వి. రాజశేఖర్

# ప్రజల గుండెల్లో చెరగని మహానేత డా॥ వైఎస్ రాజశేఖరరెడ్డి

## శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం : మహానేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 69వ జయంతి వేడుకలను స్థానిక వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గోపాలపురంలో డా॥ వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహెూన్నత వ్యక్తి డా॥ వైఎస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ మహానేత స్వర్గీయ వైఎస్‌ఆర్ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసారని, ఉన్నత విలువలు కలిగిన వ్యక్తి అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గుడిమెట్ల బాపిరెడ్డి, ఓదూరి దానయ్య, మీసాల నరసింహ మూర్తి, ఓదూరి సత్యనారాయణ, అడపా నాగేశ్వరరావు, కర్రి నాగిరెడ్డి, గొలుగూరి ముని రెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్పిటిసి సాకా ప్రసన్నకుమార్, వైస్ ఎంపిపి దండు వెంకట సుబ్రమణ్య వర్మ, ఎంపిటిసిలు కొండేపూడి రామకృష్ణ, సయ్యపరాజు బాలరాజు, బొక్కా వెంకటలక్ష్మి, జవ్వాది రవిబాబు, దొమ్మేటి అర్జు నరావు, కర్రి అశోక్ రెడ్డి వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# ఆదర్శ రైతులను ఆదుకోవాలని వినతిపత్రం

ఆలమూరు : కీ॥శే॥ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి నియమించి ప్రభుత్వానికి అనుసంధానంగా వున్న 14శాఖలకు సంబంధించి కేవలం 1000 రూ.లు గౌరవ వేతనంతో పనిచేసిన ఆదర్శ రైతులను టిడిపి ప్రభుత్వం రోడ్డు పాలుచేసిందని జొన్నాడకు చెందిన ఆదర్శ రైతు సంఘం నాయకులు తాడి మెహెర్ ఆదిత్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ మేరకు ప్రజా సంకల్పయాత్రలో వున్న వైయస్సార్‌సిపి అధినేత వై.యస్. జగన్మోహనరెడ్డికి ఆయన వినతిపత్రం అందజేసారు. వైయస్సార్‌సిపి అధికారంలోకి రాగానే ఆదర్శ రైతులను కొనసాగేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాంద్ర నాగమోహనరెడ్డి, వనుం శ్రీహరి, కట్టా శ్రీనివాసు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# దేశాన్ని చుట్టుముడుతున్న పాత్రికేయుడు

## - ప్రమాదాల నివారణకై 28 వేల కి॥మీ॥ బైక్ ర్యాలీ - ఇప్పటివరకు 17 రాష్ట్రాల్లో 18 వేల కి॥మీ॥ పూర్తి

## - హెల్మెట్‌ధారణపై ప్రతిప్రాంతంలోనూ అవగాహన




విశాఖపట్నం : భారతదేశంలో రోడ్డు ప్రమాదాల నివారణే తన ధ్యేయమని సీనియర్ పాత్రికేయుడు శరత్‌శర్మ నడుం బిగించారు. గత ఏడాది హెల్మెట్‌ను వినియోగించకపోవడంతో రోడ్డు ప్రమాదాల్లో 52 వేల మంది మృతిచెందడం తనను కలచివేసిందని శరత్‌శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 17 వేల కిలోమీటర్లు బైక్ ర్యాలీ పూర్తిచేసుకున్న శరత్‌శర్మ దంపతులు మంగళవారం విశాఖ చేరుకున్నారు. ఈ సందర్భంగా వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యవర్గం శరత్‌శర్మ దంపతులను సాదరంగా స్వాగతించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో శరత్‌శర్మ మాట్లాడుతూ 60 ఏళ్ల వయసులో తాను 29 రాష్ట్రాల్లో 28 వేల కిలోమీటర్లు బైక్‌ర్యాలీ చేపట్టాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. మార్చి 18న హర్యానాలో తన బైక్‌ర్యాలీని ప్రారంభించానని ఇప్పటివరకు 17 రాష్ట్రాల్లో 18 వేల కిలోమీటర్లు బైక్ ర్యాలీ పూర్తిచేయడం జరిగిందన్నారు. 29 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలు బూటాన్‌తో కలిపి 28 వేల కిలోమీటర్ల బైక్ ర్యాలీని త్వరలో పూర్తిచేస్తానన్నారు. హర్యానాలో



ప్రారంభించిన తన ర్యాలీ తిరిగి ఢిల్లీలో ముగిస్తుందన్నారు. హెల్మెట్ వినియోగించకపోవడం వల్ల గత ఏడాది 52 వేల మంది మృతిచెందారని, కాబట్టి ప్రతిఒక్కరికి హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మృతిచెందిన వారిలో అత్యధిక శాతం 18 నుంచి 35 గల వయస్సు గలవారేనన్నారు. కాబట్టి యువత హెల్మెట్‌ను వినియోగించి ప్రాణాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యువత ఆరోగ్యంగా వుంటేనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. తాను కూడా తన పర్యటనలో బయట ఆహారం తీసుకోకుండా ప్రజల మధ్యే వుంటూ, వారి పెట్టింది తింటూ ప్రమాదాల నివారణకు తనవంతు అవగాహన కల్పిస్తున్నానన్నారు. పాత్రికేయుడిగా 60 ఏళ్లు పూర్తిచేసుకొని పదవీ విరమణ చేసిన తరువాత ఈ సంకల్పయాత్రను చేపట్టానన్నారు. కాబట్టి దేశవ్యాప్తంగా తాను చేస్తున్నా బైక్ ర్యాలీని దృష్టిలో వుంచుకొని ప్రతిఒక్కరూ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసం పాత్రికేయుడిగా శరత్‌శర్మ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయన బైక్‌ర్యాలీ యాత్ర విజయవంతం కావాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు. వి.జె.ఎఫ్. ఎస్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్ తదితరులు శరత్‌శర్మ, డాక్టర్ మంగళం దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# నాకిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తాను

భీమునిపట్నం: తనకిచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తాని జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ గాడు వెంకటప్పడు అన్నారు. ఇటీవలే పశుగణాభివృద్ధి చైర్మన్‌గా ఎన్నికయిన సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉండి ఈ పదవి నాకు మంత్రి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా గంటాకు, పెందుర్తి, చోడవరం, విశాఖ తూర్పు, ఎమ్మెల్యేలకు, మాజీమంత్రి, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్లకు, టీడీపీ అధ్యక్షులకు, నాయకులకు, పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదట ఎంపిపి బాధ్యతలు వదిలిన రెండు నెలలకే నాకు జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ పదవి నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతీఒక్కరికి అవకాశాలు వస్తాయని నాకు ఇంతటి అవకాశం వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. మండల స్థాయిలో ఎలాంటి అభిమానం చోరగొన్నానో అదే విధంగా జిల్లా స్థాయిలోను అలాంటి అభిమానం సంపాదించడానికి అందరి సహకారం కావాలని కోరారు. రైతు కుటుంబానికి వచ్చిన నేను పాడి పరిశ్రమ అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు. అందుకు తగ్గ పద్దతులను ఆవలంబించి రైతులకు మేలు చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికి కలసిరండి

– సిపిఐ జిల్లా కార్యదర్శి మధు



ఆలమూరు : సామాజిక న్యాయం దళితుల సంక్షేమం కోసం నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికి కలసి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం దళితుల సంక్షేమం కోసం నూతన రాజకీయ ప్రత్యామ్నాయానికై దళిత చైతన్య ప్రచార యాత్రలో భాగంగా మంగళవారం స్థానిక సమత స్వచ్ఛంద సేవాసంస్థ కార్యాలయంలో జిల్లెళ్ల ఏసురాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడి, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడి, బిజెపి, ఆరెస్సెస్ మూకలు దళితులపై నిరంతరం దాడులు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దళితులపై దాడులు చేస్తున్నవారి రక్షిస్తూ అమరావతిలో అంబేద్కర్ స్మృతివనం నిర్మించి అక్కడ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామనడం దళిత వర్గాలను మోసగించడమేనని ఆయన అన్నారు. అనంతరం ఈ నెల 14వ తేదీన రాజమహేంద్రవరం రివర్‌బేలో నిర్వహించు రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సులో దళిత సంఘాల నాయకులు, సామాజిక ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పెద్దిరెడ్డి రాము, మండల సిపిఐ కార్యదర్శి కొండే రామకృష్ణ, జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రతినిధి జి.మాధవస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండా దుర్గారావు, కపిలేశ్వరపురం సిపిఐ మండలశాఖ కార్యదర్శి చిట్టూరి ప్రసాద్, గుత్తి నాగేశ్వరరావు, వి.శ్యామ్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సమీకరణలో సహకరించండి

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు. ఆర్డీవో విజ్ఞప్తి



నర్సీపట్నం: ఓటర్ల జాబితా సమీకరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లలో రాజకీయపార్టీల ప్రతినిధులు సహకరించాలని నర్సీపట్నం ఎన్నికల అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి వి. విశ్వేశ్వరరావు కోరారు. ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయాలపై మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 31వ తేదీ వరకు ఓటర్ల జాబితా పరిశీలన జరుగుతుందని, ఆగస్టు 31వ తేదీ వరకు మార్పులు చేర్పులను పరిశీలించి సెప్టెంబర్ 1వ తేదీ నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రాజకీయ పార్టీకి ఓటర్ల జాబితా అందజేస్తామని, గ్రామ సభలలో ప్రదర్శిస్తామని దానిలో ఏమైనా ఆక్షేపణలు ఉంటే మార్పులు, చేర్పులను అధికారుల దృష్టికి తేవాలన్నారు. కొత్త ఓటర్ల నమోదును అన్‌లైన్‌లో చేసుకున్నట్లయితే ఎటువంటి తప్పులకు అవకాశం ఉండదన్నారు. కాబట్టి ఓట్ల నమోదు వెబ్‌సైట్ ద్వారా జరిపించాలన్నారు. సెప్టెంబరు 1వ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు ఓటర్ల జాబితా నమీకరణకు అర్హులైన ప్రతీ ఓటరు జాబితాలో చేర్పించేందుకు కీలకమైన సమయమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఒకే ప్రాంతంలో గదులను మార్పు చేసిన పోలింగ్ కేంద్రాలు 14, పేరు మార్చినవి 13, కొత్తగా ఏర్పాటు చేస్తున్నవి పది పోలింగ్ కేంద్రాలుగా పేర్కొంటూ అందుకు గల కారణాలను వివరించారు. గ్రామీణ ప్రాంతంలో 1200, పట్టణ ప్రాంతంలో 1400 మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో మరొక కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని గూర్చి పార్టీ ప్రతినిధుల నుండి సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు వి.వి.రమణ, అంబేద్కర్, కనకారావు, ఎన్నికల డిటి తులసిలక్ష్మి, నాలుగు మండలాలకు చెందిన వివిధ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు. దేశం పార్టీ నుండి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రుత్తల చిన రమణ, కౌన్సిలర్ చెరుకూరి సతీష్, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాల టిడిపి అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, రుత్తల శేషుకుమార్, టీడీపీ నాయకులు లాలం అచ్చిరాజు, మళ్ల గణేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కోనేటి రామకృష్ణ, బిజెపి పార్టీ నుండి పి.అరవింద, సుసర్ల సప్తగిరి, భారత జాతీయ పార్టీ తరపున కే.నారాయణ, సిపిఎం పార్టీ తరపున డి.సత్తిబాబు, సాపిరెడ్డి నారాయణమూర్తి, జనసేన పార్టీ ఎ.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సులను రెగ్యూలర్ చేయాలి

ఎపిఎస్‌జి.స్టాఫ్ నర్సెస్ యూనియన్ డిమాండ్



కాకినాడ: వైద్యఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్టాఫ్‌నర్సులను రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంట్రాక్టు ,అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.భవాని డిమాండ్ చేసారు. రాష్ట్ర కమిటీ మేరకు మంగళవారం స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు. అచ్చుతవల్లి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నిటీ లీవు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు.జిల్లా ఉపాధ్యక్షురాలు కె. విజయశాంతి మాట్లాడుతూ 35 రోజుల క్యాసువల్ లీవులు కల్పించాలని, జూలై 30న కాకినాడ కలెక్టరేట్ వద్ద , ఆగష్టు 13న విజయవాడలో జరిగే ధర్నాలకు పెద్దఎత్తున తరలి వచ్చి ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసినసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శివరలక్ష్మి మాట్లాడుతూ రెగ్యులరైజేషన్ కు కోర్టు తీర్పు అంటూ సాకు చూపిస్తున్న ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు సమానపనికి సమానవేతనం విధానం ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు.

అనంతరం అడ్మిని స్టేట్ ఆఫీసర్ బి. సుమతికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జివి. రమణ ,ఉపాధ్యక్షురాలు కె.విజయశాంతి,అరుణ,సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కనికిరెడ్డి



రావులపాలెం : అహర్నిశలు కళాశాల అభివృద్ధికి పంచాయితీ ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయడం శుభపరిణామమని, సంకల్పం ఉంటే కార్యాచరణ ఫలం లభిస్తుందని, ఎన్నో సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి, కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్న పోతంశెట్టి కనికిరెడ్డిని కళాశాలల విద్యాకమిటీ చైర్మన్‌గా నియమించడం శుభసూచికమని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక డిగ్రీ, జూనియర్ కళాశాల వద్ద అభివృద్ధి కమిటీ అభినందన సభ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, డిసిఎమ్ఎస్ కె.వి. సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ రాజపురస్కార్ అవార్డు గ్రహీత పోతంశెట్టి కనికిరెడ్డి లాంటి విద్యావంతులని, సేవాభావం కలిగిన వ్యక్తి అని, పాఠశాలలు, కాలేజీలు అభివృద్ధికి కమిటీలు ఏర్పడడం శుభసూచికమని, విద్యార్ధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు, క్రీడల్లో విద్యార్ధులు రాణించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చేందుకు, విద్యార్ధుల అభివృద్ధికి, క్రమశిక్షణకు ఈ కమిటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. బండారు సత్యానందరావు మాట్లాడుతూ పేద మధ్య తరగతి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్నారని, ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు అభివృద్ధి చేసి విద్యార్ధులను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నామని సూచించారు. విద్యా పరంగా రావులపాలెం మంచి పేరు సంతరించుకుందని, ఇలాంటి సమయంలో గ్రామ పెద్దలు కళాశాలల అభివృద్ధికి సహకరించి, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కృషి చేయాలని, పిజి కాలేజి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా పోతంశెట్టి కనికిరెడ్డి, సెక్రటరిగా కొవ్వూరి నరేష్‌కుమార్ రెడ్డి, సభ్యులుగా పి. సత్యనారాయణరెడ్డి, జె. రామకృష్ణ, కె. శ్రీనివాసరావు, టి. విశ్వేశ్వరరావు, కె. మాణిక్యం, కె. వెంకటరెడ్డి, పి.వి.వి. సత్యనారాయణరెడ్డి, పి. చిన్నారావు, ఎస్. వెంకట నరసింహరాజు, పి. శ్రీను, ఎమ్. సోమశేఖరరెడ్డి, ఎన్. సుబ్బారెడ్డి, ముఖ్య సలహాదారుగా ఎమ్. తిరపారెడ్డిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతుమూడి విజయలక్ష్మి, ఉప సర్పంచ్ కొవ్వూరి జగన్నాధరెడ్డి, గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి, పల్లికొండ సుధీర్, బండారు వెంకట సత్తిబాబు, నెక్కంటి వెంకన్న, కళాశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## RX 100 ఇంటెన్సివ్ లవ్‌స్టోరి.. డైరెక్టర్

సింధూరపువ్వు చిత్రంలో లవర్ బాయ్‌గా కనిపించి తెలుగు ప్రేక్షకుల మన్ననలు పొందిన రాంకీ చాలా కాలంగా పరిశ్రమకు దూరంగా ఉన్నారు. తాజాగా అజయ్ భూపతి దర్శకత్వంలో రూపొందిన 100 అనే చిత్రంలో నటించారు. కథ, పాత్ర నచ్చడంతోనే ఈ చిత్రంలో భాగమయ్యానని ఆయన తెలిపారు. టెక్నికల్‌గా ఈ చిత్రం బ్రహ్మాండంగా ఉంటుందని రాంకీ వెల్లడించారు. జూలై 12న రిలీజ్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో రాంకీ ఈ చిత్రానికి సంబంధించిన, వ్యక్తిగత జీవితానికి చెందిన విషయాలను పంచుకొన్నారు. రాంకీ చెప్పిన విషయాలు ఆయన మాటల్లోనే..

RX 100 కథ తీసుకొని నా వద్దకు వచ్చారు. కథ విన్న తర్వాత వెంటనే ఆ పాత్రను చేయాలనుకొన్నాను. కొందరు కథను అలా ఇలా అని చెబుతారు. కానీ షూటింగ్‌కు వచ్చిన తర్వాత చెప్పింది ఒకటి చేసేది ఒకటిగా ఉంటుంది. అలాంటి సమయంలో యాక్టర్లు కాంప్రమైజ్ అయితే వారికి ఉన్న ప్రతిష్ట దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది. కానీ RX 100 దర్శకుడు అజయ్ భూపతి ఏదైతో చెప్పాడో అది తీశాడు. దర్శకుడు అజయ్ భూపతి పనితీరు చూసి మొదటి రోజే ఇంప్రెస్ అయ్యాను. ఏదైతె చెప్పాడో అలానే తీశాడు. రాంగోపాల్ వర్మ వద్ద సహాయకుడిగా పనిచేసిన ఆయనకు RX 100 చిత్రం తొలి ప్రయత్నం. కానీ 30 చిత్రాలు అనుభవం ఉన్న దర్శకుడిగా ప్రతిభను చాటుకొన్నారు. కొన్ని సినిమాల్లో క్లైమాక్స్‌లోనే రెండు కెమెరాలు ఉపయోగించరు. కానీ ఈ చిత్రానికి సంబంధించి ప్రతీ సీన్‌లోను ఐదు కెమెరాలు ఉపయోగించారు. దర్శకుడు అజయ్ భూపతి కథపై సుమారు రెండేళ్లు కసరత్తు చేశారు. RX 100 చిత్ర కథ అంతా సినిమాగా అతడి మైండ్‌లో ఉంది. ఏ క్యారెక్టర్‌ను ఎలా చేయించుకోవాలో అతడికి తెలుసు అని నేను నిర్ణయించుకొన్నాను. నా తరహాలో నేను చేసుకుంటూ పోతుండటంతో అలా కాదు.. ఇలా కాదు.. అని ఎలా కావాలో అలా చెప్పి చేయించుకొన్నారు. నాపై పూర్తిగా కంట్రోల్ సాధించాడు. నాలోని కొత్త నటుడిని ఆవిష్కరించారు. RX 100 సినిమా చక్కటి ప్రేమ కథ. నేటివిటితో కూడిన లవ్ స్టోరి. అలా అని రొటీన్ లవ్ స్టోరి కాదు. చాలా ఎమోషనల్ స్టోరి. వాస్తవ సంఘటనను అతడు కథగా అల్లుకొన్నాడు. ఎవరిని నొప్పించకుండా కథను తెరకెక్కించాడు. ఈ రోజుల్లో అమ్మాయిలు ఎలా ఉంటారో అని చాలా బోల్డుగా చెప్పిన సినిమా RX 100. RX 100 100 చిత్రంలో హీరోకు గాడ్ ఫాదర్ లాంటి క్యారెక్టర్ చేస్తున్నాను.

ఓ ఫ్రెండ్ కుమారుడిని చాలా ఇష్టంగా ప్రేమించే వ్యక్తి పాత్రను పోషించాను. ఈ చిత్రంలో నేను బ్రహ్మచారిని. పెళ్లికాదు. హీరో కోసం నేను ఏం చేశానన్నదే నా పాత్ర స్వరూపం ఉంటుంది.

## చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి

– తహశీల్దార్ రమాదేవి

కొయ్యూరు : దుకాణం ముందు చెత్త వేస్తే ఊరుకునేది లేదని తహశీల్దార్ రమాదేవి దుకాణాదారులకు హెచ్చరించారు. పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రతీ దుకాణాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీలోపు చెత్త వేయుటకు చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపారుల వ్యర్ధ పదార్ధాలు ఎక్కువగా ఉంటున్నాయని, ప్లాస్టిక్ వడకం దుకాణాదారుల వలన జరుగుతుందని వెంటనే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## బివిపి ఆధ్వర్యంలో నాటిన మొక్కలు

భీమునిపట్నం: అఖిల భారతీయ విద్యార్థిపరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎబివిపి జిల్లా కో కన్వీనర్ అచ్చిబాబు ఆధ్వర్యంలోమండలం లోని తాళ్ళవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కోకన్వీనర్ అచ్చిబాబు మాట్లాడుతూ ఎబివిపి 1949లో ఓం ప్రకాష్ బెహల్ అనే ప్రొపెసర్ స్థాపించినట్లు తెలిపారు. అప్పటినుంచి జాతీయ నాయకులు భగత్ సింగ్,వివేకానంద, ఝాన్సీలక్ష్మీబాయి వంటి జాతీయ నాయకులు వలె ఎబివిపి విద్యార్థిశక్తి జాతీయ శక్తి అనే నినాదం తో పనిచేస్తుందని అన్నారు.ఉత్తమమైన విద్యార్థి సంస్థ అనేమాట ఎబివిపి కి మాత్రమే దక్కినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల లో మొక్కలు నాటారు. ఇంకా ఈ కార్యక్రమంలోనగర సంయుక్త కార్యదర్శి ఎస్.శ్రీను, ఎం.ఎస్. నారాయణ, స్కూల్ పి.టి జాన్ రబ్బీ తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

రావులపాలెం: విద్యార్ధులు అభ్యున్నతికి దాతల సహకారం మరువలేనిదని, దాతలు మరింతగా కృషి చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని హెడ్‌మాస్టర్ కె. లక్ష్మీపతిరావు అన్నారు. మండల పరిధి దేవరపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కె. లక్ష్మీపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా సర్పంచ్ జి. వెంకట్రాజు, మండల విద్యాశాఖాధికారి ఎమ్.హరి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానం పిల్లలకు చాలా అవసరమని, విద్యార్ధులు కంప్యూటర్ లో మంచి జ్ఞానం పొందాలని తెలియజేసారు. అనంతరం పాఠశాలలో విద్యార్ధుల కంప్యూటర్ శిక్షణ కోసం కోసూరి సీతారామరాజు బహూకరించిన కంప్యూటర్‌ను ప్రారంభించారు. అలాగే పద్మశ్రీ స్టీల్ ప్లాంట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఐరన్ మెష్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటిసి నామాల నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి వర్షానికే రహదారి ఛిద్రం

– ఇసుక లారీ రాకపోకలతో దిగబడిపోయిన రహదారి

– పట్టించుకోని అధికారులు

– ఆందోళనబాట గ్రామస్తులు సన్నద్ధం...?



అమలాపురం : చిన్నపాటి వర్షానికి మూడు ప్రధాన గ్రామాల ప్రజల రాకపోకలు చేసే రహదారి ఛిద్రమైంది. పంట కాలువ ప్రక్కనే ఉండటం... అధిక లోడు ఇసుక లారీల రాకపోకలు చేయడంతో ఒకవైపునకు దిగబడిపోయింది. పట్టించుకోవలసిన అధికారులు పత్తా లేకుండాపోయారు. ఇదీ అమలాపురం మండలం ఇందుపల్లిగరువు బొంతు రామ్మోహనరావు వంతెన నుంచి ఇందుపల్లి వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం...

ఇందుపల్లి, సాకుర్రు, తొండవరం, భట్లపాలెం తదితర గ్రామాల ప్రజలు తమ పనులు నిమిత్తం అమలాపురం చేరుకోవాలంటే ఇదే ప్రధాన రహదారి. ఈ రహదారిపై నిత్యం వేలాది మంది రాకపోకలు చేస్తూ వినియోగించుకుంటున్నారు. ఓ వైపు అప్పర్ కౌశిక, మరో వైపు కొబ్బరి తోటలు ఉన్నాయి. అయితే ఇటీవల ఓ షోరూమ్‌కు చెందిన వారు కొబ్బరితోటలను కొనుగోలు చేయగా, ఆ ప్రాంతంలో షోరూమ్ గొడౌన్ నిర్మాణ నిమిత్తం వందలాది ఇసుక లారీలతో ఈ రహదారి మీదుగా తోలించారు. అయితే అధిక లోడు కారణంగా రహదారి దిగబడిపోయింది. అప్పటి నుంచి రాకపోకలు చేసేందుకు ప్రయాణికులు చాలా ఇబ్బందికరంగా మారింది. ఆదివారం , సోమవారం ఇసుక తరలిస్తుండగా కొన్ని లారీలు దిగబడిపోగా వాటిని ప్రొక్లెయిన్ సహాయంతో నెట్టించారు. దిగబడిన చోట గోతులు తీయడంతో రహదారి పూర్తిగా ధ్వంసమైంది. వర్షం కారణంగా గోతుల నుండా నీరు ఉండటంతో దీంతో మోటారు వాహనదారులు గోతులలో పడిపోతున్నారు. ఈ విషయమై కొందరు గ్రామస్తులు యాజమాన్యానికి తెలియజేసినా పట్టించుకోలేదు. ప్రభుత్వ పథకాల్లో రహదారి మంజూరుకు కృషిచేస్తానని చెప్పడమే తప్ప రహదారి దిగబడిపోయి నెలలు గడుస్తున్నా చర్యలు మాత్రం శూన్యం. దీంతో ఇందుపల్లి గ్రామస్తులు, వాహదారులు ఊరంతా తిరిగి స్కూల్స్‌కు, కళాశాలలకు వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించిందని వారు విమర్శిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు :

ఇసుక లారీల రాకపోకలతో దిగుబడిపోయిన రహదారిని సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. నెలల కావస్తున్నా చూసీచూనట్లు వ్యవహరించినట్లు తెలుస్తోంది. తమ సొంత పనులకోసం ప్రభుత్వ రహదారిని ఛిద్రం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. రహదారికి తక్షణమే మరమ్మతులు చేయకుంటే ఆందోళన చేపట్టేందుకు సన్నద్ధమయ్యేందుకు ఇప్పటికే చర్చించుకున్నట్లు తెలిసింది.

# ఫైర్ స్టేషన్ ప్రారంభించిన హోం మంత్రి చినరాజప్ప



అనకాపల్లి : పట్టణంలోని గూడ్స్ షెడ్ వద్ద నూతనంగా నిర్మించిన 80 లక్షల రూపాయలతో లారెన్స్ ఆధ్వర్యంలో నిర్మితమైన నూతన అగ్నిమాపక కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోం శాఖా మంత్రి వర్యులు నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే పీలా గోవిందసత్య నారాయణ కలిపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందుబాటులో ఉన్న, అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించుకుని రాన్నున్న విపత్తులను ముందే పసిగట్టి వాటిని ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే రాష్ట్రంలో జరుగుతున్న, రోడ్డు ప్రమాదాల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారని వాటిని నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలలో ప్రజలు ఇబ్బందులు గురికాకుండా, అత్యాధునిక వాహనాలను అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. 16 వేల లీటర్లు సామర్ధం ఉన్న, అగ్నిమాపక వాహనాల్ని రాష్ట్రంలో మూడు ప్రవేశపెట్టగా అందులో ఒకటి అనకాపల్లికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ ఐజి సత్యనారాయణ, ఎస్పీరాహుల్ దేవ్ శర్మ, జెడ్పీటీసీ చైర్మన్ లాలం భవానీ, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, పల్లెల గంగాభవానీ, ఆర్డీవో సూర్యకళ, టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీష్, డాక్టర్ నారాయణరావు, మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి విష్ణుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# జమిలికి జైకొట్టిన వైకాపా

## కేంద్ర, రాష్ట్రాలలో హంగ్ ఏర్పడితే..



దిల్లీ: జమిలి ఎన్నికలకు వైకాపా మద్దతు ప్రకటించింది. ఈ మేరకు జాతీయ న్యాయ కమిషన్‌కు వైకాపా నేతలు విజయసాయిరెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు దిల్లీలో లేఖను అందజేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలపై తమ పార్టీ అభిప్రాయాన్ని జాతీయ న్యాయ కమిషన్‌కు అందజేసినట్టు వెల్లడించారు. జమిలి ఎన్నికలతో ఖర్చు, అవినీతి తగ్గుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. కేంద్రం, రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే పరిస్థితి ఏమిటని న్యాయ కమిషన్‌కు అడిగామని.. ఏ ప్రభుత్వమైనా కూలిపోతే మిగిలిన కాలానికే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారని విజయసాయి ఈ సందర్భంగా వెల్లడించారు.

**భాజపా అభ్యర్థికి మద్దతివ్వం**

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ పదవికి భాజపా, మిత్ర పక్షాలు అభ్యర్థిని నిలబెడితే మాత్రం తాము మద్దతివ్వబోమని స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వనందున భాజపా అభ్యర్థికి మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని విజయసాయి రెడ్డి అన్నారు.

జమిలి ఎన్నికలకు రాజకీయ పార్టీలు జాతీయ న్యాయ కమిషన్ నిర్వహించిన సంప్రదింపుల్లో భాగంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశాయి. ఇప్పటికే నాలుగు పార్టీలు దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జైకొట్టగా.. తొమ్మిది పార్టీలు వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు వైకాపా నేతలు న్యాయ కమిషన్‌ను కలిసి తమ మద్దతు ప్రకటించడంతో జమిలికి జైకొట్టిన పార్టీల (తెరాస, శిరోమణి అకాలీదళ్, అన్నాడీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ) సంఖ్య ఐదుకు చేరింది.

# నాపై వేధింపులు తగదు

## పోలీసుల చిత్రహింసల నుండి కాపాడండి

### ఓ వ్యాపార వేత్త వేడికోలు



విశాఖ క్రైం : చట్టబద్ధమైన పొగాకు వ్యాపారం చేసుకుంటున్న తనపై పోలీసుల వేధింపులు తగదని ప్రముఖ వ్యాపారి భీమలింగేశ్వర రావు వాపోయారు. ప్రముఖ హోటల్‌లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2013 వరకు పొగాకు వ్యాపారం బాగా జరిగేదని, ఆ తరువాత వ్యాపారం మానేసి పోలీస్, ఆహార భద్రతా శాఖ అధికారులు తనపై తప్పుడు ఆరోపణలు పెట్టి కేసులలో ఇరికించారని వాపోయారు.

పొగాకు. మద్యం తదితర వ్యాపారాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అధిక ఆదాయం సమకూర్చి బెడుతున్నాయని, అలాంటి వ్యాపార కేంద్రాలపై పోలీసులు నిఘా పెట్టి తప్పుడు కేసులు బనాయించడం సబబు కాదని బీమా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఇప్పటికైనా పోలీసుల వేధింపులు ఆపాలని, ఇది సరియైన పద్ధతి కాదని తనపై దాడులు ఆపాలని కోరుతున్నారు.

## ఈసారైనా సభ జరగనివ్వండి

**జులై 18నుంచి వర్షాకాల సమావేశాలు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్**

దిల్లీ: ఈసారైనా పార్లమెంటు సమావేశాలు సజావుగా జరగనివ్వాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ ఎంపీలకు లేఖ రాశారు. గత పార్లమెంటు సమావేశాల్లో వివిధ అంశాలపై ఎంపీల ఆందోళనలతో గందరగోళ పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. దీంతో ఎలాంటి తీర్మానాలు లేకుండానే సమావేశాలు ముగిశాయి. తిరిగి వచ్చే వారంలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పుడైనా సభను సక్రమంగా జరగనివ్వాలని స్పీకర్ రాసిన లేఖలో ఎంపీలను కోరారు. దీంతో ఎలాంటి తీర్మానాలు లేకుండానే సమావేశాలు ముగిశాయి. తిరిగి వచ్చే వారంలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పుడైనా సభను సక్రమంగా జరగనివ్వాలని స్పీకర్ రాసిన లేఖలో ఎంపీలను కోరారు.

# రాష్ట్ర వ్యాప్త పర్యటనకు లోకేశ్ సిద్ధం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువనేత, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో అధినేత చంద్రబాబు పార్టీ అంతర్గత వ్యవహారాలపై దృష్టి సారించగా, లోకేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి శ్రేణులను సమాయత్తం చేయనున్నారు.

# శ్రీ తులసీ కల్యాణ మండపం ప్రారంభం

## కుమ్మరాపల్లిలో ప్రారంభోత్సవం



యలమంచిలి రూరల్ : విశాఖ జిల్లా రాంబిల్లి మండలం కుమ్మరాపల్లి గ్రామంలో విశాఖ డెయిరీ కుమ్మరాపల్లిలో శ్రీ తులసీ కల్యాణ మండపం విశాఖ డెయిరీ వారు నిర్మించారు. మంగళవారం కల్యాణ మండపాన్ని యలమంచిలి శాసనసభ్యుడు మరియు విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు అయిన పంచకర్ల రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ నుంచి పాలు పంపిణీ చేస్తున్న 95 మంది సభ్యులకు ఏరువాక బోనస్‌గా రూ.1,20,77లు పంపిణీ చేశారు. 2017-18 సంవత్సరానికి సుఖీభవ కార్డులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి మునిసిపల్ చైర్మన్ పిల్లా రమణ కుమారి, శాసనమండలి సభ్యులు పప్పల చలపతి రావు, రాంబిల్లి ఎం.పి.పి. కన్నం అనిత, యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డి. రంగనాయకులు, విశాఖ డెయిరీ యలమంచిలి యూనిట్ మేనేజర్ ఎన్. నాగేశ్వర రావు, సూపర్‌వైజర్ బి. రామచంద్రనాయుడు కుమ్మరాపల్లి పాల కేంద్ర అధ్యక్షుడు గొల్లవిల్లి సూర్యనారాయణ, సెక్రటరీ యల్లపు పైడినాయుడు, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









## వింబుల్డన్ షాట్‌కు ఫిదా..

**ఐసీసీ నంబర్ 1 టెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఫెదరర్**

న్యూఢిల్లీ : దిగ్గజ టెన్నిస్ ఆటగాడు రోజర్ ఫెదరర్‌కి ఐసీసీ టెస్ట్ క్రికెట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కట్టబెట్టింది. టెన్నిస్ ప్లేయర్‌కి క్రికెట్‌లో నంబర్ వన్ ర్యాంక్ ఏంటని ఆలోచిస్తున్నారా..? ఈ స్విస్ దిగ్గజ ఆటగాడు వింబుల్డన్ నాలుగో రౌండ్‌లో అడ్రియన్ మన్నారినోను 6-0, 7-5, 6-4 తేడాతో ఓడించాడు. అడ్రియన్‌పై ఆధిపత్యం చెలాయించిన ఫెదరర్ మ్యాచ్ మధ్యలో ఆడిన షాట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.

ఫెదరర్ డిఫెన్సివ్ షాట్ వీడియోను ట్వీట్ చేసిన వింబుల్డన్ నిర్వాహకులు.. దానికి రేటింగ్ ఇవ్వమని ఐసీసీని సరదాగా కోరారు.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750








VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com